సూర్య
దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 3 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 20




## శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష మల్లెపూలతో పుష్పార్చన



8 లో



దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క

జిల్లాలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

# పేదలకు కడుపునిండా తిండిపెట్టడమే ప్రభుత్వ ధ్యేయం



ములుగు సూర్యప్రతినిధి, ఏప్రిల్ 2, ( మేజర్ న్యూస్ సూర్య) : పేదలకు కడుపునిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని, దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో సన్నబియ్యం మిగతా 2లో..

## పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు

రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



5 లో



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అరిగోస పడుతున్న ప్రజలు

కేసీఆర్‌ను ఎందుకు పొగొట్టుకున్నామనే బాధ ప్రజల్లో బలంగా ఉంది

కేసీఆర్ ను సీఎం చేసే దిశగా మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉంది

ఈనెల 27న దేశంలో నే ఏ రాష్ట్రంలో చేయని రీతిలో అతి పెద్ద సభ నిర్వహిస్తున్నాం

5 లక్షల నుంచి 10లక్షల మంది ప్రజలు సభకు వచ్చే అవకాశం

2 లో

## చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతం



ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయం

జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన

వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి ప్రావిణ్య

2 లో

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చేసి చూపిస్తాం

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్



7 లో

# పేదలకు కడుపునిండా తిండిపెట్టడమే ప్రభుత్వ ధ్యేయం



మొదటి పేజీ తరువాయి..

పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జీలతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఆహారభద్రతా చట్టం తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ దేనని, నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ, తదితర సాగునీటి ప్రాజెక్టులను తెచ్చిందీ తామేనని వెల్లడించారు. ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఆహార భద్రత చట్టంవలె ప్రతీ వ్యక్తికి పని కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకం తీసుకువచ్చారని వివరించారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని తెలిపారు. పేదరికం పోవాలనే సంకల్పంతో గూడు, గుడ్డ, బియ్యం అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తోందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఇతర దేశాలకు సన్నబియ్యం ఎగుమతి చేసే స్థాయికి వచ్చామన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సన్నవడ్లకు క్వింటాకు రూ.500ల బోనస్ అందించామని పేర్కొన్నారు. జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని స్పష్టం చేశారు. గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసిందన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ములుగులోని బీసీ సంక్షేమ భవన్ లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.





మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీలేని రుణాలు : మంత్రి

మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, స్వయం సహాయక సంఘాలు పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయిలో స్వయం సహాయక మహిళా సంఘాల సమావేశం అదనపు కలెక్టర్, ఇంచార్జీ డీఆర్ డీఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రితోపాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ప్ సీఈఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు రూ.250కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, రుణాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందన్నారు. ములుగు జిల్లాలో పర్యాటక ప్రాంతాల్లో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రుణాలు అందించిందన్నారు. అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్డీఓ వెంకటేష్, డీసీఎస్వో షా ఫైజల్ హుస్సేని, డీసీఎస్వో డీఎం రాంపతి, తహసిల్దారులు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన కుమార్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అరిగోస పడుతున్న ప్రజలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ సూర్య, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అరి గోసలు పడుతున్న తీరును మనం చేస్తూనే ఉన్నామని బీఆర్ఎస్ నేతలు అన్నారు. బుధవారం మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపి కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, గ్యాదరి బలమల్లు , శ్రీనివాస్ రెడ్డిలు సభ పనులకు శాస్త్రోకత్తంగా పూజలు చేసి పనులు ప్రారంభించారు. బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగను ఈనెల 27న హనుమ కొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా రజతోత్సవ మహా సభ ప్రారంభ పనులకు బుధవారం బీఆర్ఎస్ నేతలు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదిన దేశం మొత్తంలోనే ఏ రాష్ట్రంలో చేయని రీతిలో అతి పెద్ద సభ ఇక్కడా జరగబోతుందని చెప్పారు. సాధించిన తెలంగాణ ను దేశంలోనే నెంబర్ 1 గా నిలిపిన నాయకుడు కేసీఆర్ అన్నారు. 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ రజతోత్సవ వేడుకలను వరంగల్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. నాటికి బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్ల అయినా సందర్భంగా అసలు ఈ పార్టీ ఎందుకోసం పుట్టింది ఉద్యమ సమయంలో ఎంత మంది ఉద్యమకారులు అమరులయ్యారు, తెలంగాణ ధ్యేయంగా రాష్ట్రాన్ని సాధించుకున్న తీరు మరోసారి గుర్తు చేస్తుకుంటూ సభ జరుగుతుందన్నారు. కేసీఆర్ ను ఎందుకు పోగోట్టుకున్నామనే బాధ ప్రజల్లో బలంగా ఉందని తెలిపారు. మరోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రజతోత్సవ సభ ఉమ్మడి వరంగల్ లోనే జరగడం మనందరం సంతోషించాల్సిన విషయమన్నారు. దాదాపు 160 ఎకరాల్లో సభ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. 1200 నుండి 1600 ఎకరాల్లో పార్కింగ్ ఇతర వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. 5 లక్షల నుంచి 10 లక్షల మంది ప్రజలు సభ కు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఈ సభ ను విజయవంతం చేయాల్సిందిగా పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతం

### హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్

హనుమకొండ, సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య: చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద , పి.ప్రావిణ్య లు అన్నారు. బుధవారం హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసు.కున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్టడీ టూర్లో భాగంగా డంపింగ్యార్డును సందర్శించిన కలెక్టర్లు అధికారుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్ధాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు





ప్రతిరోజు వస్తున్న 1000 మెట్రిక్ టన్నుల చెత్త, సెగ్రిగేషన్, ఆ తదుపరి ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలను ఏ విధంగా చేస్తే బాగుంటుందని సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లగా శాశ్వత పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు వరంగల్ కు ఒక కమిటీని శుక్రవారం నాడు పంపించనున్నట్లు రాంకీ సంస్థ ప్రతినిధులు కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్లోని చెత్తను జవహర్నగర్ డంపింగ్ యార్డుకు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. డంపింగ్ యార్డ్లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డు ను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సందర్శించనున్నారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తే ఇబ్బందులు ఉండవనే అవకాశాలను పరిశీలిస్తారని తెలిపారు.

## మంచి నీటి ఎద్దడి నివారణకు చర్యలు

### గౌండ్లపల్లి లో డిఎంఎఫ్టీ నిధులతో బోరు



మల్హార్, ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని గౌండ్లపల్లి లో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను ఆదేశించారు. దీంతో మంజూరైన డిఎంఎఫ్టీ నిధులతో బుధవారం గౌండ్లపల్లి లో మంచినీటి ఎద్దడి నివారణకు బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ శ్యామ్ సుందర్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం, నాయకులు రావుల ఆంజనేయులు, పల్లెర్ల మధు, గోపగాని రాజయ్య, చంద్రమౌళి, తిరుపతి, సత్యనారాయణ, మహిళా నాయకురాలు పల్లెర్ల కవిత మహిళలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బాలకిషోర్ రెడ్డి అండ



గీసుగొండ ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని సూర్యతండా (దూధ్ తండా )గ్రామానికి చెందిన మాజి ఎంపీటీసీ బానోత్ శ్రీనివాస్ తల్లి బానోత్ సారమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం మర్రెడ్డి,వీరగోని రాజకుమార్ పరామర్శించి,ప్రజా సేవకులు,కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందాచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంద రమేష్, పొగాకు బీక్షపతి,మాజి సర్పంచులు కేలోత్ సరోజ, స్వామీచౌహన్, బాధవత్ అమ్మి పంతులు, రవీందర్మరకాల, మోహనరెడ్డి ,లింగారెడీ, వంకుడోతూ తిరుపతి, ,దర్మంసోత్ వీరన్న,బానోత్ రమేష్,బాధవత్ కృష్ణ, కాండ్రు మాధవరావు, సాయిలి స్వామి, వంకుడోత్ రాజు,దునికి, వాంకు డోతు లక్ష్మణ్ నాయక్,కొమురయ్య,గుగులోత్ రాజు,ఎడ్ల బాబు,స్వామి, దౌడు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది

### రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక్క కిలో బియ్యం మాత్రమే

### ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది

### ఊర నవీన్ రావు మండల అధ్యక్షులు



గణపురం రూరల్, ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య :ప్రతి ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తున్న కేంద్రం ఒక్కో కిలో కు40 రూపాయలను వెచ్చిస్తున్నదిఈ మొత్తం కూడా కేంద్రమే భరిస్తున్నది అలాగే కరోనా ఆపద సమయం నుంచి పేదలకు ఇబ్బంది కాకుండా ఉచిత పథకాన్ని నిరాటంకంగా ఇప్పటికీ కేంద్రం కొనసాగిస్తున్నది కేంద్రం ఐదు కిలోలు అందియగా రాష్ట్రం ఒక్క కిలో మాత్రమే కలుపుతున్నారుసన్నబియ్యానికి 10 రూపాయలు మాత్రమే కలిపిన రాష్ట్ర ప్రభుత్వం దీంతో మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుతుంది ఇవన్నీ స్థానిక ఎన్నికల కోసమే మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లో విఫలమై ప్రజలను మార్చడానికి కేంద్ర పథకాన్ని కూడా వాడుకోవడానికి దిగజారారు ఇక మీ మాయ మాటలు ప్రజలు నమ్మరు. రాబోయే కాలంలో స్థానికఎన్నికల్లో కాంగ్రెస్ కనుమరుగైపోతుంది. అని ఆయన అన్నారు.

# రేషన్ షాప్‌ల వద్ద మోడీ ఫోటో పెట్టాలి

### కేంద్రం 5 కిలోల బియ్యం ఇస్తే..రాష్ట్రం ఇచ్చేది కిలో బియ్యమే!

### సొమ్ము ఒకరిది.. సోకొకరిది అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ తీరు

### బీజేపీ స్టేట్ కౌన్సిలర్ మెంబర్ - గట్టికొప్పుల రాంబాబు

గీసుగొండ ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీల బియ్యం ఉచితంగా అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం కిలో బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ తామే ఇస్తున్నట్లు సొమ్మొకరిది సోకు ఇంకొకరిది అన్నచందంగా వ్యవహరిస్తుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు.భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో 16వ డివిజన్ ధర్మారంలో బుధవారం బీజేపీ డివిజన్ అధ్యక్షు రాలు జాలిగపు ప్రసన్న రాంప్రసాద్, బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు,బీజేపీ నాయకుల ఆద్వర్యంలో పలు రేషన్ షాప్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా గట్టికొప్పుల రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం 2014 నుండి నేటి వరకు దారిద్ర రేఖకు దిగిన ఉన్న ప్రజలందరికీ దేశవ్యాప్తంగా రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడం చాలా మంచి ఉపయోగకరమని,ఆ సన్న బియ్యాన్ని ఇస్తున్నది కేంద్రంలో ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఇస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు



ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని,సొమ్మొకరిది సోకు కోరిది అనే చందంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాశి అశ్విని కుమార్,ఆరె కుమార్,డివిజన్ మాజీ అధ్యక్షులు సుంకరి రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి శంకతల శ్రీనివాస్,బీజేపీ సీనియర్ నాయకులు బండారు కట్టయ్య,బీజేపీ నాయకులు వెంకటేష్, నాగరాజు,విజయ్ స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వంట సామగ్రి అందజేసిన మాజీ ఎమ్మెల్యే

కాటారం, ఏప్రిల్ 02, మేజర్ సూర్య న్యూస్ : ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేయూత నందించారు. కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన జిముడ దుర్గక్క అనే మహిళకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత మహిళను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి, ఆమెకు నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, 25 కిలోల బియ్యం అందజేశారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని ఆమెకు భరోసా కల్పించారు. అలాగే స్థానిక తహశీల్దార్కు ఫోన్ చేసి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దుర్గక్క కుటుంబానికి తక్షణ సాయం అందించాలని కోరారు. కాటారం మండలంలో పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. దేవరాం పల్లిలో బండి మధునయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, పరికిపల్లిలో ఇటీవల శస్త్ర చికిత్స చేసుకున్న కోలుగురి సమ్మయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆదివారంపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న రత్న రమేష్ రెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు జక్కు రాకేష్ , జోడు శ్రీనివాస్, బండం రాజమణి, ముల్కలపల్లి శ్రీలక్ష్మి చౌదరి, కొండగొర్ల వెంకటస్వామి ,గాలి సదవలి, చీమల వంశీ, బండం లక్ష్మారెడ్డి, మెడిగడ్డ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## టెక్నీషియన్ల అత్యవసర వైద్య సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్

### జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ దినోత్సవం సందర్భంగా టెక్నీషియన్లకు సన్మానం

మల్హార్, ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య : ప్రాణాపాయ సమయంలో మెడికల్ టెక్నీషియన్లు అందించే వైద్య సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల సేవలను కొనియాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏప్రిల్ 02 న జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల 108 టెక్నీషియన్ అద్దూరి భాస్కర్, తాడిచెర్ల ప్రైమరీ హెల్త్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ వర్షిణిప్రియ ను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ జాతీయ ఎమర్జెన్సీ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా టెక్నీషియన్ గొప్ప తనాన్ని కొనియాడారు. మనిషికి వచ్చిన జబ్బు ఎలాంటిదో తెలుసుకుని ధృవీకరించేది టెక్నీషియన్స్ మాత్రమే అని 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న టెక్నీషియన్ ప్రమాదాలు జరిగిన సమయంలో ఎంతో ధైర్యంగా కీలకంగా వ్యవహరించి రోగిని తొలి గంటలోనే ప్రాథమిక వైద్యం చేస్తూ అత్యున్నత వైద్యం అందించేందుకు హాస్పిటల్ కు చెరుకునే వరకు ప్రాణాలను రక్షించేందుకు ప్రయత్నం చేస్తున్నారని కొనియాడారు. మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు



108 వాహనం కావాలని తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను కోరగానే మండలానికి 108 వాహనాన్ని కేటాయించారని ప్రజలు అట్టి అంబులెన్స్ సద్వినియోగం చేసుకుని అత్యవసర సమయంలో రక్షణ పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేనం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం, ఆకుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల ఆంజనేయులు, మేడగాని చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## చదువుకున్న నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శీను

పరకాల, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి 21 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శీను అన్నారు .పరకాల మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి వ్యవసాయేతర రుణాలు మరియు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి వ్యవసాయ అనుబంధ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓబియంయంయస్ వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోని రెండు జిరాక్స్ సెట్లు మండల పరిషత్ కార్యాలయంలో అప్పగించాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయానికి తొలి సారి వచ్చిన డీఆర్డీఓను పరకాల మండల పరిషత్ అబివృద్ధి అధికారి, కార్యాలయ , ఈజీఎస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కే నారాయణ . డిఆర్డీఓ ఏఓ శ్రీనివాస్ రెడ్డి ,పర్యవేక్షకులు శైలశ్రీ, ఏపీఓ ఇందిర పాల్గొన్నారు.




# అడవిలోని చెట్లను నరకకుండా రక్షించాలి

## గొత్తి కోయ గిరిజనులతో ఆత్మీయ సమ్మేళనం: మంత్రి ధనసరి అనసూయ సీతక్క



తాడ్వాయి ఏప్రిల్ 02మేజర్ న్యూస్ సూర్య: అడవిలోని చెట్లను నరకాకుండా రక్షించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు.బుదవారం తాడ్వాయి మండలం కేంద్రం లోని సమ్మక్క సారక్క కల్యాణ మండపంలో గుత్తి కోయ గిరిజనులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ శబరిష్ లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు,కరెంట్ సమస్య, వాటర్ సమస్య,రేషన్ కారడ్స్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు కోరారు.త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని,అడవులను నరకకుండా కాపాడాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,ఎఫ్ డి ఓ, రాహుల్ కిషన్ యాదవ్ డి ఎస్ పి,రవీందర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్




రవిచందర్, మండల ప్రత్యేక అధికారి రాంపతి సిఐ రవీందర్ మండలాధికారులు, తాహసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, జిల్లాలోని 84 గుత్తికొయ గ్రామాల పెద్దలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు

# ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**వేసవి నేపథ్యంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

**ఎన్ఆర్ఈజీఎస్, పెన్షన్స్, యూనిఫామ్స్,సెర్ప్ కు సంబంధించిన పనులు వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ సూర్య: రాజు యువ వికాసం దరఖాసుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్స్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిపిఎంలు, ఏపీఓలు, తదితర అధికారులతో కలిసి రాజీవ్ యువ వికాసం పథకం అమలు, త్రాగునీరు సరఫర, ఎన్ఆర్ఈఆర్జిఎస్, పెన్షన్స్, సేర్ఫ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా జిల్లాలో నిరుద్యోగులైన యువతీ, యువకుల కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి అందరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు.మండల స్థాయిలో సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవా లన్నారు.దరఖాస్తుదారులకు పూర్తి గైడ్ చేయుటకు సిబ్బంది నియమించాలని సూచించారు. జిల్లా ప్రత్యేక అధికారులు ఉదయం,సాయంత్రం రాజీవ్ యువ వికాసం పై నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరం, ఈ సంవత్సరం వేసవికాలం యాక్షన్ ప్లాన్ ప్రకారం మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎంపీడీవోలు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రజలకు త్రాగునీరు అందించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. త్రాగునీరు సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి స్థానిక సోర్స్ ద్వారా సరఫరా చేయాలని అన్నారు. రానున్న ఒకటి





రెండు మాసాలలో వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, సెర్ఫ్ పెన్షన్, సదరం, యూడిఐడి పోర్టల్ ద్వారా సర్టిఫికెట్లు తదితర అంశాలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని నిజమైన లబ్ధిదారులకు వేగంగా సేవలను అందించాలన్నారు. జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు నేటి నుండి ప్రత్యేక కార్యచరణ ప్రకారము రాజీవ్ యువ వికాసం పథకం, త్రాగునీరు సరఫర, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి ఉదయం సాయంత్రం నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మాచారి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాస్, దేశి రామ్, మండల ప్రత్యేక అధికారులు మరియన్న, సురేష్, శ్రీమన్నారాయణ, విజయనిర్మల, ఇరిగేషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు

### రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి


### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్ , ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకంపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30 ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మొత్తం 90 లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారని, వాటి ద్వారా 2 కోట్ల 81 లక్షల 50 వేల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేదకు కడుపునిండా నాణ్యమైన సన్న బియ్యం బువ్వను అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. ఈ పథకం పక్కదారి పట్టకుండా, ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఈ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని



335 రేషన్ దుకాణాల ద్వారా 1,61,264 అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3,151మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతకుముందు ఘనపూర్ (స్టేషన్), జాఫర్గడ్, చిల్పూర్, రఘునాథపల్లి మండలాల వారీగా పలువురు లబ్ధిదారులకు ఈ సందర్భంగా సన్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఇంఛార్జి డీసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీఎం సీఎస్ హతీరాం, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, శంకరయ్య, సంబంధిత శాఖ అధికారులు, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సిబ్బంది, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.





# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగాం అర్బన్, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ సూర్య: సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రేషన్ షాప్, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం





చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, తహసీల్దార్ హుస్సేన్, ఇంఛార్జి డీసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, రేషన్ డీలర్లు ఎల్లయ్య, అబ్బాస్, డీటీ సీఎస్ శ్రీనివాస్, రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణ పత్రిక విడుదల

శాయంపేట, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని మత్స్యగిరి స్వామి దేవాలయంలో ఆదివారం జరిగే సీతారామచంద్రస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు.బుధవారం శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో సీతారామచంద్ర మూర్తుల కళ్యాణ కరపత్రాలను దేవాలయ అర్చకులు అరుట్ల కృష్ణమాచార్యులు, అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి విడుదల చేశారు. సీతారామచంద్రుల కళ్యాణాన్ని ఆదివారం ఉదయం 10:30 గంటలకు తలంబ్రాలు తీసుకురావడం జరుగుతుందని, 11 గంటలకు కంది శ్రీనివాస్ రెడ్డి చే ధార్మిక ఉపన్యాసం ఉంటుందని, మధ్యాహ్నం 12. 05 నిమిషాలకు సీతారామచంద్ర మూర్తుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కళ్యాణం అనంతరం అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి దంపతులచే మహా అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. సీతారామచంద్రమూర్తుల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, తదనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృప కు పాత్రులు కావాలని చైర్మన్ బిక్షపతి కోరారు. ఈ కార్యక్రమంలో నీల సమ్మిరెడ్డి, రంగారెడ్డి, గిద్దమారి సురేష్, కోమటి గణేష్, గొట్టిముక్కుల సుమన్, బత్తుల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



కాటారం, ఏప్రిల్ 02, మేజర్ సూర్య న్యూస్ : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు చీటూరి రాజలింగు గౌడ్ అధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు, పాపన్న గౌడ్ ఆశయాలను గౌడ కులస్తులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిటూరి రాజలింగు గౌడ్, మార్క రవీందర్ గౌడ్, చిటూరి మల్లయ్య గౌడ్, చీకట్ల స్వామి గౌడ్, మారగోని తిరుపతి గౌడ్, బొడిగే రాజీర్ గౌడ్ , మారగోని రాజబాపు గౌడ్, గణపతి గౌడ్, పడాల శంకర్ గౌడ్ , కరెంగల వెంకన్న గౌడ్, మారగోని నాగయ్య, మహేష్ గౌడ్, కిరణ్ గౌడ్, శ్రవణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ , శివ గౌడ్, రవికుమారి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులు అరెస్ట్

### 8 మంది రిమాండ్...పరారీలో ఉన్న గుండేటి కార్తీక్



సంగెం,ఎప్రిల్02( మేజర్ న్యూస్ సూర్య ): మండలంలోని గవిచర్ల గ్రామంలో ఉగాది పండుగ రోజున గుండా బ్రహ్మయ్య జాతర ఉత్సవాలు జరుగుతుండగా అక్కడికి కుంటపల్లి గ్రామానికి చెందిన చిర్ర బన్నీ (21)తండ్రి రాజు,.ఆదివారం రోజున తన స్నేహితులతో కలిసి జాతరకు రాగా అక్కడ చిర బన్నీ సిగారేట్ తాగుతూ ఉండగా అక్కడే ఉన్న వేల్పుల సిద్దు,21 సంవత్సరాలు వాసన వస్తుందని,పక్కకు పొమ్మనగా బన్ని కోపంతో వెళ్ళిపోయాడు.మళ్ళి కొద్దిసేపు అయినాక తిరిగి వచ్చి ఇద్దరు గోడవ పడ్డారు.కోపం పెంచుకున్న సిద్దు అతని బందువులు అయినా గుండేటి సునీల్,30 సంవత్సరాలు,గుండేటి మహేందర్,30 సంవత్సరాలు, గుండేటి కోమ్మాలు,62 సంవత్సరాలు,గుండేటి కార్తిక్(పరారిలో ఉన్నాడు). గుండేటి రాజు,43 సంవత్సరాలు,మెట్టుపల్లి భరత్ ,27 సంవత్సరాలు, గుండేటీ రాజకుమార్,24 సంవత్సరాలు,మెట్టుపల్లి చిన్న భరత్,23 సంవత్సరాలు లను ఫోన్ చేసి పిలిపించారు.గుండేటి సునీల్ మా అల్లున్ని తో గొడవ పడుతవరా అని అంటూ..మహేందర్,కొమ్మలు కార్తీక్ లు బన్ని మేడ పై డొక్కలో చాతి పై కొట్టగా కింద పడటంతో కొమ్మాలు పొత్తి కడుపులో తన్నినాడు.ఆ సమయములో గుండేటి రాజు,43 సంవత్సరాలు,మెట్టుపల్లి భరత్ 27 సంవత్సరాలు,గుండెటి రాజకుమార్,24 సంవత్సరాలు,మెట్టుపల్లి చిన్న భరత్,23 సంవత్సరాలు అను వారు చిర్ర బన్నీ అన్నను అతని స్నేహితులను అనగాబట్టి,విచక్షణ రహితంగా కొట్టడం,తన్నడం వలన చిర బన్నీ మృతి చెందినాడు.మృతుని అన్న చిర్ర శివ ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి బుధవారం రోజున నమ్మదగిన సమాచారం మేరకు పర్వతగిరి మండలంలోని శ్రీనగర్ క్లాస్ రోడ్ వద్ద గల మామిడి తోట వద్ద 08 మంది నిందితులని పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఆటో,రెండు మోటార్ సైకిల్ ఐదు సెల్ ఫోన్స్ స్వాదినం చేసుకోవడం జరిగినదని,ప్రస్తుతం కార్తిక్ పరారిలో ఉన్నట్లు కార్తిక్ దొరకగానే రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు.ఈ 8మంధిని గురువారం రోజున రిమాండ్ పంపించడం జరుగుతుందని ఏసిపి తిరుపతి పత్రిక సమావేశంలో తెలిపారు.అనంతరం ఈ కేసును అనాతికాలంలో చెందించిన పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్,సంగెం ఎస్సై ఎల్.నరేష్ ను అభినందించారు

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు



### రేగొండ, రంగయ్యపల్లి కేంద్రాల డిఓలు : రాజేశ్వరి,సతీష్

### రంగయపల్లీ కేంద్రంలో డిఈఓ రాజేందర్ తనిఖీ

### పరీక్షా నిర్వహణపై ఆరా

రేగొండ,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్ (సూర్య) : విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పరీక్షలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయని రేగొండ, రంగయ్యపల్లీ పరీక్షా కేంద్రాల డిపార్టుమెంటు అధికారులు(డిఓ) రాజేశ్వరి, సతీష్ లు తెలిపారు. బుధవారం జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షను రంగయ్యపల్లి పరీక్ష కేంద్రంలో డిఈఓ రాజేందర్ తనిఖీ చేసి పరీక్ష నిర్వహణపై ఆరా తీసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు రెండు కేంద్రాల్లో మొత్తం 297 మంది ఉండగా ఎవరు గైర్హాజరు కాకుండా వంద శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. బుధవారం జరిగిన పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ కేంద్రాల వద్ద సందడి చేశారు. ఈ సందర్భంగా ఓరియంటల్ సైన్స్కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4వ తేదీల్లో జరగాల్సి ఉండగా వాటికి కొద్ది మంది విద్యార్థులు మాత్రమే హాజరవుతారని, ఈ రెండు కేంద్రాల్లో ఆ పరీక్షలు రాసే విద్యార్థులు లేరని రెండు కేంద్రాల డిఓ లు తెలిపారు. జిల్లా అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్లు పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయటంతో, అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా పరీక్షలు సాగినట్లు డివో లు రాజేశ్వరి, సతీష్ లో తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీల నిర్వహణ

ఏటూరునాగారం ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూర్ నాగారం నందు బుధవారం రోజున సామాజిక శాస్త్రాల ( చరిత్ర,రాజనీతి శాస్త్రము,ఆర్థిక శాస్త్రం ) ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ విషయాలపై పరిజ్ఞానం కోసం మరియు వివిధ విభాగాల నుండి ( ఆర్ట్స్, సైన్స్ కామర్స్, గణిత, కంప్యూటర్, భాషా శాస్త్రాల ) క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమమును ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ డి నవీన్ ప్రారంభించి ప్రసంగిస్తూ ఈ క్విజ్ పోటీలు ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులను ఐదు గ్రూపులుగా విభజించి కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన మొదటి బహుమతి, రెండవ బహుమతిని సాధించిన విద్యార్థులను ప్రశంసిస్తూ, బహుమతుల ప్రధానానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగాధిపతి సిహెచ్ . వెంకటయ్య, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి కె రమేష్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి పి భాస్కర్, ఐ క్యు ఏసి కన్వీనర్ డాక్టర్. పి జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా న్యాయ నిర్ణయితలుగా జీవవేణి, మున్ని లు వ్యవహరించగా వివిధ శాస్త్రాల అధ్యాపకులు సంపత్, సుమలత, శేఖర్, భావన మరియు తదితర అధ్యాపక బృందము , విద్యార్థులు పాల్గొన్నారు.






## కొనయమాకులలో సన్నబియ్యం పంపిణీ



గీసుగొండ ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ (సూర్య): కొనయమాకుల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమలత,రేషన్ డీలర్ మైముదా బేగం, ఎండి రహీం,వజ్ర రాజు,పీసాల రాజేశ్వర్ రావు,లక్కీడే తిరుపతి,మార్గం వెంకటేశ్వర్లు,గుండెకారి రాజు, ఎండి పాషా, వజ్ర ఉపేందర్,సిరిసే నర్సింగ రావు,గ్రామ పెద్దలు పీసాల మల్లాజీ, మార్గం సదానందం, లింగంపల్లి రాజు,పోలీసు శంకర్ రావు,అక్బర్,పీసాల బాబురావు,వాజీద్ పాషా,వినోదకుమార్. సిరిసే అశోక్,చీమలపాటి సురేష్,రేషన్ లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చేసి చూపిస్తాం

## డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే

## ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్

నర్సింహులపేట ఏప్రిల్ 2 సూర్య మేజర్ న్యూస్. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చేసి చూపిస్తాం, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న సంకల్పం తో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.బుధవారం మండలంలో వంతడపుల, పెద్ద నాగరం,కొమ్ములవంచ, రామన్న గూడెం గ్రామంలోని సన్న రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ పేదవారికి బుక్కెడన్నం పెట్టాలన్న ఆలోచనతో నాణ్యమైన సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించామని,రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తామని. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందనీ అన్నారు.ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకమనీ వారు కొనియాడారు.పేదలు దొడ్డు బియ్యం తినలేరనీ. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారనీ. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించామని. పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని వారు తెలిపారు.దేశంలోనే





అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిందని సంతోషంవ్యక్తం చేశారు. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉందనీ రైతుల శ్రమ ఎక్కడికీ పోదనీ. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశమని,మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించామని. రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచామని వారు పేర్కొన్నారు.రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందనీ. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సహిస్తున్నామని, ప్రజా ప్రభుత్వంలో రైతు సంతోషంగా ఉండాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నమని వారు అన్నారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి లింగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చీర్ర సతీష్ గౌడ్, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, సొసైటీ డైరాక్టర్ రజినీకాంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు వెంకన్న గౌడ్ మహబూబ్ ఖాన్ ధాశ్రు నాయక్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్న శ్రీకాంత్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పాలయ్యయాదవ్ కామాటం వెంకన్న యాదవ్ రమేష్ నాయక్ ప్రవీణ్ నరేష్ గౌడ్ రామకృష్ణ మల్లయ్య మధుకర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ రాజేష్ వీరన్న ఐలయ్య యాదవ్ జిల్లా నేతలు రఫీ తోట సురేష్ వెంకట్ రెడ్డి సోమలింగం మండల నాయకులు అలువల శ్రీను దోమల యాదగిరి వెలిశాల యకయ్య మధు లింగన్న యాదవ్ ఉపేందర్ ముఖేష్ రమేష్ శ్రీనివాస్ రావు రాజు అశోక్ రెడ్డి ఉపేందర్ గౌడ్ నిమ్మల శ్రీనివాస్ లచ్చు రవీందర్ రెడ్డి నరేష్ సురేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 25 శాతం రాయితీతో

## ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్

తొర్రూర్ ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : ఈనెల రెండో తేదీన ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీతో ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేసుకుని అవకాశం కల్పించిందని తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ స్థలం యాజమానులకు జి. ఓ. ఆర్టి. ఎన్ ఓ.182. ఈనెల 2 న ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారు ఏప్రిల్ 30వరకు ఫీజులు చెల్లించి 25 శాతం రాయితీ పోంది ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేసుకోనేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.




# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సంపేట,ఏప్రిల్ 2,మేజర్ న్యూస్ (సూర్య): పేద మధ్యతరగతి ప్రజలకు ఐదు సంవత్సరాలుగా ఉచిత రేషన్ ఇస్తున్నటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీ కి నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో రేషన్ షాప్ దగ్గర పాలాభిషేక కార్యక్రమం లో ముఖ్యఅతిథి బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈ రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్ధిదారులకు ఇస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా వివరించే బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చారు. అనంతరం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి పత్రిక సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు 10,000 కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తూ రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఐదు కిలోల బియ్యం





చొప్పున ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని దానికే మీము ఇస్తున్నట్లు చిన్న లీడర్ నుండి పెద్ద లీడర్ వరకు ఫోటోలకు ఫోజులిస్తున్నారు అని ఎద్దేవ చేశారు.అంతేకాక రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి,బియ్యం నింపడానికి సంచులకి, సంచులను కట్టే తాడుకి, రవాణాకి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని మరియు ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆ తర్వాతనే రేషన్ షాపుల యొక్క ప్రారంభోత్సవాలుగాని ఇంకా ఇతర కార్యక్రమాలు అయినా చేయాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉన్నటువంటి 182 రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సహాయాన్ని క్లుప్తంగా తెలిపే బోర్డు లను అమర్చాలని పౌర సరఫరాల శాఖ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి , ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, తనుగుల అంబేద్కర్ , నేదురు రాజేందర్, తడుక వినయ్ , రాధారపు అశోక్ , నాయిని అశోక్ గారు, ప్రతాప్ రెడ్డి, గంగిడి మహేందర్ రెడ్డి, పొదిల్ల రామచందర్, అచ్చ దయాకర్ , కొంకిస విగ్నేష్ గౌడ్ ,వివిధ మోర్చాల నాయకులు, పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కడుపు నింపేందుకే

# సన్న బియ్యం పంపిణీ

### కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు

### పంపిణీ చేసిన మంత్రి సీతక్క



తాడ్వాయి ఏప్రిల్ 02మేజర్ న్యూస్ సూర్య : నిరుపేదల కడుపు నింపే అందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని. పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారము మండల కేంద్రంలోని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులు 26 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకరతో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది పర్వదినాన రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ విషయమని దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఈ పథకం ద్వారా తెలంగాణలో నిరుపేదలందరికీ లబ్దిచేకూరుతుందని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని



రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకం అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజా ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించ బోతోందని ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానో త్ రవి చందర్, మండల తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమనవాని, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ , బెజ్జురి శ్రీనివాస్ ,అశ్విని సూర్య నారాయణ,మంకిడి నరసింహస్వామి,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న,సింగిల్ విండో డైరెక్టర్ యాణాల సిద్ది రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, మండల నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి, బండారి చంద్రయ్య,ఇర్స వడ్ల నారాయణ,మంకిడి నర్సయ్య, యూత్ నాయకులు మర్రి నరేష్, చిరంజీవి,దుబాసి సుధాకర్,నూనవత్ శ్రీను , పులి నర్సయ్య , తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా విద్యార్థులకు నీటి కొరత లేకుండా చూడాలి

### వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2,మేజర్ న్యూ స్ (సూర్య):వేసవి దృష్ట్యా విద్యార్థులకు నీటి కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గార్ల మండలంలోని ఆశ్రమ హై స్కూల్, కె.జి.బి.వి, ఎస్.సి బాలికల, బాలుర వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టోర్ గదిని, డైనింగ్ హాలు, క్లాస్ రూంలు, పరిశీలించి అధికారులు, వంట వండే సిబ్బంది తో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియో గించకూడదని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. టాయి లెట్, బాత్రూం లను పరిశీలించి చుట్టూ పరిసరాలను





పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు నీటి కొరత లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఇబ్బంది కలుగాకుండా చూడాలన్నారు విద్యార్థులతో మాట్లాడి ప్రత్యేక శిక్షణ, తరగతుల నిర్వహణ, ప్రశ్న, జవాబు పత్రాల నమూనాలపై అవగాహన, మధ్యాహ్న భోజనం, తదితర విషయాలపై విద్యార్థులను ఆరాతీశారు. విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బోధనా సిబ్బందికి సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని ఎస్.సి (ఎసి), ఎస్.టి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళను తనిఖీ చేసి విద్యార్థులతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం అందించే నాణ్యమైన భోజన వివరాలను అని అడిగి వంట పదార్థాలను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అధికారులతో అన్నారు.ఈ తనిఖీ లో వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష మల్లెపూలతో పుష్పార్చన



హనుమకొండ , ఏప్రిల్ 02, మేజర్ న్యూస్: వరంగల్ మహా నగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానములో శ్రీ భద్రకాళి వసంత నవరాత్ర మహోత్స వాలలో భాగంగాబుధవారం శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష మల్లె పూలతో పుష్పార్చన అంగ రంగ వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు.

## రేషన్ షాప్ ల వద్ద మోడీ ఫోటో పెట్టాలి

### కేంద్రం 5 కిలోల బియ్యం ఇస్తే..రాష్ట్రం ఇచ్చేది కిలో బియ్యమే!

### సొమ్ము ఒకరిది.. సోకొకరిది అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ తీరు

### బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి



పరకాల, ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీల బియ్యం ఉచితంగా అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం కిలో బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ తామే ఇస్తున్నట్లు సొమ్మొకరిది సోకు ఇంకొకరిది అన్నచందంగా వ్యవహరిస్తుందని బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి, బిజెపి పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ అన్నారు. భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పలు రేషన్ షాప్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం 2014 నుండి నేటి వరకు దారిద్ర రేఖకు దిగిన ఉన్న ప్రజలందరికీ దేశ వ్యాప్తంగా రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడం చాలా మంచి ఉపయోగకరమని,ఆ సన్న బియ్యన్ని ఇస్తున్నది కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ అని ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నారని పేర్కొన్నారు. తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని, సొమ్మొకరిది సోకొకరిదని అనే చందంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగ పురుషోత్తం, వేముల అశోక్ ,లబ్ధిదారులు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ లెక్చరర్ తో పాటు నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అజారుద్దీన్ సత్కారం



ఏటూరునాగారం. ఏప్రిల్ 2. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం కేంద్రంలోని చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన అజారుద్దీన్ జూనియర్ లెక్చరర్ తో పాటు 4 ప్రభుత్వ ఉద్యోగాలు ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో జూనియర్ లెక్చరర్ ( గెజిటెడ్ ) గా ఎంపికైన ఏటూర్ నాగారం చిన్న బోయినపల్లి కి చెందిన అజారుద్దీన్ ను స్థానిక ఆశయం గ్రంథాలయం నిర్వాహకులు అయిన లైబ్రరీ మూవ్మెంట్ సభ్యులు ధూపాటి సతీష్ , యూనూస్, లయీమ్, చాంద్ పాషా, కవిత, రాజేష్, ఘనంగా సన్మానించారు. దూపాటి సతీష్ మాట్లాడుతూ మిత్రుడు అజారుద్దీన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమైన క్రమంలో తను ఎదుర్కొన్న సమస్యల గురించి మీతో పంచుకోవాలని అనుకుంటున్నాను 2022 వరకు కూడా కనీసం చిన్న గవర్నమెంట్ ఉద్యోగానికి కూడా ఎంపిక కాలేదు తన తోటి మిత్రులు గవర్నమెంట్ ఉద్యోగాలు మరియు ప్రైవేట్ సెక్టార్లలో సెటిల్ అయ్యారు అయినా తను నమ్ముకున్న అక్షరం అనే ఆయుధాన్ని విడవకుండా తను ఎంతో ఇష్టపడే టీచర్ వృత్తి కోసం ఆరాటపడుతూ ప్రైవేటు టీచర్ గా పని చేస్తూ తన ప్రిపరేషన్ కొనసాగించి నేడు అందరిని ఆశ్చర్యపరిచేలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు అందులో రెండు గెజిటెడ్ స్థాయి ఉద్యోగాలు సాధించాడు. తనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది యువతకు మార్గ నిర్దేశకుడుగా నిలవాలని మా కోరిక అని ఆయన అన్నారు.

## భూముల వేలాన్ని ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



జఫర్ గడ్, ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వేలాన్ని ఆపకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులు, యూనివర్సిటీ భూములను వేలాన్ని ఆపాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. మాట్లాడుతూ పోలీసులు అరెస్టు చేసిన విద్యార్థులను, వామపక్ష నాయకులను, ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రపంచంలోనే గుర్తింపు కలిగిన యూనివర్సిటీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూముల విక్రయాలను వెంటనే ఆపివేయాలని హెచ్చరించారు. ప్రభుత్వ యూనివర్సిటీ వేలాన్ని ఆపాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. భూములను ప్రజా అవసరాల కోసం వినియోగించాలి కానీ, పెట్టుబడిదారుల కారు చౌకగా కట్టబెట్టడం దారుణం అన్నారు. కెసిఆర్ చేసిన పనిని రేవంత్ రెడ్డి చేస్తూ ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడడం చాలా బాధాకరం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ అరెస్టు చేస్తే సిపిఎం పార్టీ ప్రత్యక్ష ప్రజా ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని ఆపుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి షబానా, గుండెబోయిన రాజు ,కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, నల్ల తీగల శ్రీను, ఎస్.కె ఇక్బాల్, నక్క యాకయ్య, రాపర్తి రజిత, శోభ, భారతమ్మ, రజిత, వేల్పుల పెద్ద రాములు, ఎర్ర రవి, చిరంజీవి ,శంషాద్దీన్, నక్క బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# సంబురంగా సన్నబియ్యం పంపిణీ

### పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధితో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### పరకాల మున్సిపాలిటీ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

పరకాల, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ సూర్య: పేదల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని 14వ వార్డులో 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ ప్రారంభించారు. అనంతరం బుధవారం సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ





కార్యక్రమంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధితో పని చేస్తుందని,నిరుపేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటి సెల్ మాజీ అధ్యక్షుడు ఎండీ అలి,పరకాల పట్టణ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్,14వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొక్కిరాల స్వాతి, అమీనా, అశోక్, నాయకులు విజయ్,నజియా, ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి పొదుపుగా వాడుకోవాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 2(మేజర్ న్యూస్ సూర్య): గ్రామాలలో వర్షాల ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టును ఒడిసిపెట్టి పొదుపుగా వాడుకొని నీటిని వృధా చేయకూడదని అందుకోసంవాటర్ పథకాలు పేదల పాలిట వరాలు అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలో కొలన్ పల్లి గ్రామంలో వాటర్ షెడ్ యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కొలనుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భావితరాలకు నీరందించాలంటే నీటిని పొదుపుగా వాడాలని అన్నారు.భూసారం పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నీటిని సంరక్షించేందుకు ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు 2 కోట్లు 9 లక్షల 27 వేల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. స్వయం సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి,జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి కల్పన,జిల్లా ఆర్టికల్చర్,సెరికల్చర్ అధికారి



సంగీత,అశోక్ డీడి గ్రౌండ్ వాటర్ అధికారి అశోక్,తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ ఎంపీవో ప్రకాష్,జిల్లా వాటర్ షెడ్ ప్రోగ్రాం మేనేజర్ రమేష్, ఏపిఎం కిరణ్ కుమార్, ఏపీవో కుమార్ గౌడ్,జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏ పి ఎం డిఆర్డిఏ ప్రేమ్ రాజు, మండల ఆర్టికల్చర్ ఆఫీసర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు సాయన్న సేవలు మరువలేనివి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి

### ఘనంగా మొదటి వర్ధంతి

గణపురం రూరల్ ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత ముక్కెర సాయన్న గౌడ్ సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. ముక్కెర సాయిలు గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 23 ఏండ్లు సాయన్న బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేసున్నారన్నారు. భౌతికంగా సాయన్న మన మధ్య లేకపోయినా ఎప్పుడూ మన మనస్సులోనే ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పోలసాని లక్ష్మీ నరసింహరావు,



పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పుర్ణ చంద్రారెడ్డి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కట్ల శంకరయ్య, పులిగిల్ల సమ్మయ్య, బత్తిని శివ శంకర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్ చారి, ఈర్ల రాజు, ఆలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల , ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 27 న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో తరలి రావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని చల్లా నివాసంలో నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ,సంగేమ్ మండలాల, జి డబ్ల్యూ ఎం సి పరిధిలోని 15,16,17 డివిజన్లలోని సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మోసం చేసిందన్నారు. నేడు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తిరిగలేని పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. 15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతకు బయపడే స్థానిక





సంస్థ ఎన్నికలకు పోవడంలేదని తెలిపారు.స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ మరికొంత కాలం ఓపిగ్గా ఉండాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలుపాలని, పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఈ నెల 27న ఎల్కతుర్తి శివారులో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో నియోజకవర్గం నుండి తరలిరావాలని పిలుపు నిచ్చారు. నేటి నుండి ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామాలలోకి వెళ్లి సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ గ్రామం నుండి ఎంతమంది పార్టీ శ్రేణులు సభకు వస్తున్నారో, కావాల్సిన వాహనాలు ఎన్నో జాబితా సిద్ధం చేసి ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం



## టేకుమటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

టేకుమట్ల ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య : బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను, ఆలోచనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా కొనసాగించాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం మండల గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, పంగిడిపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ మండల గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వర్ధంతి వేడుకలను జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన నాయకుడని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడం కోసం విరోచితంగా పోరాటం చేసిన వ్యక్తి అని ఆయన ఆలోచనలు ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, గునిగంటి మహేందర్ గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, బొంగోనిసురేష్ గౌడ్, శంకర్, బండి



రవి, పైడిపల్లి కిరణ్ పైడిపల్లి కిరణ్, పైడిపల్లి రాజయ్య, బండి సాంబశివుడు, బండి కరంచంద్, పల్లెర్ల పోచాలు, రాపర్తి కొమరయ్య, నేరెళ్ల రమేష్ బండి రఘుపతి బొల్లి కొండ రాజయ్య, మేడిపల్లి శ్రీనివాస్, పెరుమాళ్ళ క్రాంతి కుమార్, కొయ్యల చిరంజీవి, కొయ్యల రాము, శివ, సర్వోత్తమ్. ఆయా గ్రామాల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చల్లా సుధీర్ రెడ్డిని సన్మానించినన ఎమ్మార్పీఎస్ నాయకులు

స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ విజయానికి సహకరించిన అన్ని వర్గాల నాయకులను, ప్రజా సంఘాలకు ప్రజాస్వామ్య వాదులను, రాజకీయ పార్టీలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేయండి కార్యక్రమం లో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ అధ్యక్షతన తాటికొండ గ్రామంలో స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టరూపం దాల్చిందని అన్నారు.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మానవి కోణంలో అనేక పోరాటాలు చేసి విజయం సాధించింది ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమం ఈ తెలుగు నేల మీద ఇంతకాలం నిలబడింది అంటే ఈ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల, ప్రజా సంఘాల నాయకుల, మీడియా సహకారం ఎంతో ఉన్నదని పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్ కు మొదటి నుండి సానుభూతిపరులుగా అనేక రకాలుగా సహకరించిన వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డిని సన్మానించుకోవడంలో సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చాడ ఏలియా మాదిగ, జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్ పి మండల అధ్యక్షుడు గాదె శ్రీధర్ మాదిగ, మండల ఇన్చార్జి గోవిందు ఇస్సాకు మాదిగ,మండల ఉపాధ్యక్షుడు మేడ యాకస్వామి మాదిగ, గాదె రామచందర్ మాదిగ, కళకోల రాజశేఖర్ మాదిగ, గ్రామ నాయకులు తాడూరి సునీల్, అక్కినపల్లి వెంకన్న, అక్కినపల్లి సత్యం రాజు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ వ్యతిరేక శక్తులను తరిమికొట్టాలి

### రాఘవపూర్ గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభం

### టేకుమట్ల మండల ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్



టేకుమట్ల ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య : భారత జాతిపిత మహాత్మా గాంధీని, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవహేళనగా ఇటీవల బీజేపీ,ఆర్ఎస్ఎస్ మాట్లాడిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ, టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రాఘవపూర్ గ్రామం నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ టేకుమట్ల మండల ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ప్రారంభించారు.

అనంతరం టేకుమట్ల మండల ఇన్చార్జి శ్రీనివాస రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీని బాబాసాహెబ్ అంబేద్కర్ను రాజ్యాంగాన్ని అవహేళనగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని, బిజెపి, ఆర్ఎస్ఎస్ భారతదేశం నుండి తరిమికొట్టేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ, గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను, దేశ అభివృద్ధికి వారు వేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని, భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని, అట్టి పోరాట స్ఫూర్తి నేటికీ కొనసాగుతూ చరిత్రలో చరిత్రపుటల్లో నిలిచిపోతుందని వారన్నారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కలరాస్తూ బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని ఆగం చేస్తున్నారని, అక్రమమైన మార్గంలో భారతదేశాన్ని తాకట్టు పెట్టేందుకు చూస్తున్నా మోడీ ప్రభుత్వాన్ని కూలదోయడం కోసం, భారతదేశాన్ని అగ్రభాగంలో నిలబెట్టడం కోసం కాంగ్రెస్ పార్టీ వారసులుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు ఆడేపు సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాదం కొమురయ్య, బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, మాజీ ఎంపీటీసీ సంగి రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.







### ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు

గణపురం రూరల్ ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని కల్లుగీత కార్మిక సొసైటీ ఆవరణలో సంఘం అధ్యక్షుడు మాదాసు రవి గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేజీ కే ఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ లు నారగాని దేవేందర్ గౌడ్ మోటపోతుల శివశంకర్ గౌడ్ గౌడ సంఘం జిల్లా నాయకులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ మాజీ అధ్యక్షులు అరెల్లి రాజు, గుర్రం సురేష్ గడ్డమీది రవీందర్, మదాసు అర్జున్ గౌడ్ మార్క మొగిలి గౌడ్ పాలకవర్గ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది



రాయపర్తి,ఏప్రిల్ 2(మేజర్ న్యూస్ సూర్య): బాధిత కుటుంబానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందనీ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి అన్నారు.మండల కేంద్రానికి చెందిన పిల్లి కృష్ణకాంత్ ఇటీవల మరణించగా బుధవారం బాధిత కుటుంబాన్ని రంగారెడ్డి పరామర్శించి ఓదార్చారు .ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. కృష్ణ కాంత్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాాచందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,చిన్నల ఉప్పలయ్య, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, గుడ్ల గురునాథం, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం, కిషోర్, ఐత రవి, పిరని రాజు, అశోక్, పిరని రవీందర్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## రబీ సీజన్ లో సన్నధాన్యం దిగుమతులు చేసుకోలేము

**- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్**

**- మంత్రి సీతక్కకు వినతి**

ములుగురూరల్, ఏప్రిల్ 2 ( మేజర్ న్యూస్ సూర్య) : ప్రతీ పేదవాడికి సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సన్నబియ్యం పంపిణీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కానీ తాము ఈ రబీ సీజన్ లో సన్నధాన్యాన్ని దిగుమతి చేసుకోలేమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. సన్నరకం ధాన్యంలో 67శాతం బియ్యం అందించలేమని పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసిన అసోసియేషన్ సభ్యులు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. రైతులకు క్వింటాలుకు రూ.500లు బోనస్ ఇచ్చిన గొప్ప ప్రభుత్వమని తెలిపారు. అయితే రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉన్న రైస్ మిల్లర్లను సన్నబియ్యం పాలసీ తయారీ సమయంలో భాగస్వాములను చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వానికి సహకరించాలనే సంకల్పంతో 2024--25 ఖరీఫ్ సీజన్ లో ధాన్యం దిగుమతి చేసుకొని సన్నబియ్యం డెలివరీ చేస్తున్నామని, కానీ రబీ సీజన్లో వచ్చే సన్నాలు, దొడ్డు ధాన్యం ఎండ తీవ్రతతో బాయిల్డ్ మిల్లర్లకు మాత్రమే పనికి వస్తాయన్నారు. కానీ, ప్రభుత్వం మాత్రం సన్నధాన్యం దిగుమతి చేసుకొని రా బియ్యం ఇవ్వాలని చెబుతుండటంతో ఏమీ చేయలేని స్థితిలో రైస్ మిల్లర్లు ఆందోళనలో ఉన్నట్లు వివరించారు. అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వల్ల ధాన్యం రా మిల్లులలో మిల్లింగ్ చేస్తే నూకలుగా, పరంగా మాత్రమే వస్తాయని తెలిపారు. నిజాయితీగా వ్యాపారం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈరబీ సీజన్ కు సంబంధించి సన్నధాన్యం దిగుమతులు చేసుకోలేమని, రా బియ్యం ఇవ్వలేమని మంత్రికి విన్నవించామన్నారు. మంత్రి సీతక్క స్పందించి సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు ప్రవీణ్ తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

**ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ**

**జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ నినాదం**

**అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు**

**దేశ సమాజం క్షమించదు**

**చెల్పూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్**

**పాదయాత్రలో ఎమ్మెల్యే గండ్ర**



గణపురం రూరల్ ఏప్రిల్02 మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండలం చెల్పూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ సొసైటీ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రెడ్డి కన్నెబోయిన కుమార్ యాదవ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గాజర్ల అశోక్ గౌడ్, మాజీ ఎంపీపీ కావటి రజిత రవిందర్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వెంపటిభువన సుందర్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, కొత్త వెంకన్న, పొనగంటి మలహల్ రావు, జెట్టి కనకరాజు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**-జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి**

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

రాయపర్తి, ఏప్రిల్ 2(మేజర్ న్యూస్ సూర్య):భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తో కలసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహాత్మ గాంధీ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలతో గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, దేశ ప్రజలందరూ రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర నిర్వహించి రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రజలకు వివరించారని అన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమనపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తి నీ దెబ్బ తీస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేసిందని చేస్తూనే ఉంటుంది అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బోమ్మెర కళ్యాణ్,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,పెండ్లి మహేందర్ రెడ్డి, కుందూరు జయపాల్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ ఎండి కాజా మియా ఎండి నాజర్ కందుకూరి నవీన్ తాటి పెల్లి నాగేష్ కందుకూరి బిక్షపతి గుండ్లపల్లి మధు మాందాటి సుదర్శన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, పాల్వంచ కోటేశ్వర్,గుగులోత్ యాకుబ్ నాయక్,రామా నాయక్,మహిళా నాయకురాలు వనజ రాణి,మునిత తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

## ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 02(మేజర్ న్యూస్ సూర్య):మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు అన్నారు. సైబర్ జాగృతి దివాస్ ను పురస్కరించుకొని బుధవారం మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయిబాబు మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలు ప్రమాదకరమన్నారు. మత్తు పదార్థాలు వినియోగించి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు ఇంటర్ నెట్ ను పరిమితికి మించి వాడకూడదని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం, పిన్ నంబర్లు, ఓటీపీలు ఎవరితోనూ షేర్ చేసుకోవద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి సమాచారం అందించాలని కోరారు. ఇందులో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం లాంటిది,, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,





పెద్దవంగర, ఏప్రిల్ 2, (సూర్య న్యూస్) ఉచిత సన్నబియ్యం పథకం అందించడం రాష్ట్ర ప్రజలకు వరం లాంటిదని రెవెన్యూ ఇన్స్పెక్టర్ లష్కర్,ముద్దసాని సురేష్ లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం పేదలకు ఉచిత సన్నబియ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని బుధవారం మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో రేషన్ షాప్ నందు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా అన్నారు. ముద్దసాని సురేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమే ఇందిరమ్మ ప్రజాపాలన ప్రభుత్వమని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి నేనున్నాననే భరోసాను కల్పించడమే లక్ష్యంగా ప్రజా పాలన సాగడం, పథకాల హామీల అమలుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్, ఉపాధ్యక్షుడు బొల్లు వెంకన్న, సీనియర్ నాయకులు బండారి వెంకన్న, దంతాలపల్లి రవి, జాటోత్ వెంకన్న, మాలే మోహన్ రావు, ఎర్రగొర్ల రమేష్, చట్టు యాకన్న, ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జున చారి, పల్లె వెంకన్న,ఎల్లయ్య, సైదులు, బందు సత్యనారాయణ, వెంకన్న, పల్లె గణేష్ %జూ% మాలే మోహన్ రావు, శివరాత్రి సుగుణమ్మ, కేశబోయిన మాధవి, ముత్తినేని విజయమ్మ, ఆశా వర్కర్లు, మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాట వెనక్కి తీసుకోవాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య



పాలకుర్తి ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ (సూర్య)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థి నేతల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనికి తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని. అప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని అనాలోచిత నిర్ణయం వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు, జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, గ్రామ నాయకులు పనికర రాజు, నక్క రమేష్, కొంకటి బుచ్చయ్య, సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, తోట రాజు, పెండ్లి భాస్కర్, రాచర్ల రాజు, ఏ నాగరాజు, జి కరీం, ఏ సందీప్, ఎండి మైబు, ఎండి అబ్బాస్, ఏ కుమార్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి వేడుకలు




## హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ (సూర్య)సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు తెలుగు ప్రజల గర్వించదగ్గ మహానుభావులలో ఒకరని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, పాపన్న గౌడ్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆయన జీవితంలోని గొప్ప త్యాగాలు, పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడిగా ఆయన చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు.పాపన్న గారి జీవితం మనకు ధైర్యం, నిబద్ధత, న్యాయ పోరాటం వంటి విలువలను నేర్పుతుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి సేవలను గుర్తించి, ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు.యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ తీసుకొని, సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూల వెంకటేశ్వర్లు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్,మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండీ మదర్, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్,ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పాపన్న గౌడ్ గారి అభిమానులు, యువత, పాల్గొని, మహానుభావుని సేవలను స్మరించుకున్నారు.

# బహుజనపోరాటయోధుడుసర్వాయిపాపన్న గౌడ్

## తెలంగాణ ఉద్యమ కారుడు వీరగానీ మల్లేశం



నెల్లికుదురుఏప్రిల్ 2 మేజర్ న్యూస్(సూర్య) బహుజనుల కోసంపోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అనితెలంగాణ ఉద్యమకారుడు వీరగాని మల్లేశం గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి,మన విగ్రహానికిపూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరంఆయన చేసిన పోరాటాలను ఉద్దేశించిమల్లేశంగౌడ్ మాట్లాడుతూ మొగల్ సామ్రాజుల కాలం నుండిబడుగు బలహీన వర్గాల కోసంపోరాడిన యోధుడు,మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,మాజీఎంపిటిసివెన్నాకులశ్రీనివాస్, పులి రామచంద్రు, పులివెంకన్న, గొట్టుముక్కుల ఆదిరెడ్డి,సట్లయాకయ్య, గౌడసంఘంప్రతినిధులు, విగ్రహ కమిటీ అధ్యక్షులు గడ్డంయాలాద్రి,సుధాగాని ఉపేందర్,కురియాల కృష్ణయ్య,కక్కర్ల లక్ష్మణ్, గుండ్లపెల్లి రాములు,ముత్యంవెంకన్న,గంధసిరి వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు తావు లేకుండా చూడాలి

### చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత





తరిగొప్పుల ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ (సూర్య)పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత అన్నారు తరిగొప్పుల మండలంలోని నర్సాపూర్ గ్రామంలో బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పంపిణీ చేయాలని రేషన్ డీలర్లకు వారు తెలిపారు అధికారులు కూడా పర్యవేక్షణ నిర్వహించాలని , అక్రమాలకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించాలని పనులలో అలసత్వం వహిస్తే వదిలిపెట్టేది లేదని అధికారులకు వారు తెలిపారు దీనికి తోడు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చాలావరకు మేలు జరుగుతుందని మండలంలోని లబ్ధిదారులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగేశ్వర చారి ఆర్ఐ రవీందర్ రేషన్ డీలర్ల తదితరులు పాల్గొన్నారు.

## దొంగ స్వాములను పట్టుకున్న పోలీసులు,,





పెద్దవంగర, ఏప్రిల్ 2, (సూర్య న్యూస్)పెద్దవంగ మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో గత ఫిబ్రవరి నెలలో స్వాముల వేషంతో జ్యోతిష్యం చెప్పుతూ మత్తుమందు కలిపిన బొట్టు పెట్టి స్పృహ కోల్పోయేలా చేసి బంగారు ఆభరణాలు దొంగిలించిన దొంగలు ఆలేటి గణేష్ తండ్రి సైదులు మరియు మోటం నాగరాజు తండ్రి రాములు పల్లె గూడెం గ్రామం, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా కు చెందినటువంటి దొంగ స్వాములను ఎట్టకేలకు పెద్దవంగర పోలీసులు పట్టుకొని బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు రిమాండ్ పై పంపడం జరిగిందని స్థానిక ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు.

# రేణుక (మిడ్కో) కు నివాళులర్పించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్

### ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు,జనగాం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుమ్మడి రాజుల సాంబయ్య



పాలకుర్తి ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ (సూర్య)మావోయిస్టు నాయకురాలు విప్లవ రచయిత్రి కడవెండి గ్రామానికి చెందిన రేణుక అలియాస్ మిడ్కో కు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జనగామ జిల్లా కమిటీ నివాళులర్పించింది. రేణుకా అంత్యక్రియల్లో ఆ పార్టీ జిల్లా కమిటీ పాల్గొంది రేణుక మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జనగాం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ విప్లవాల పుటిగడ్డపై జన్మించి విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసే రేణుక స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ప్రజల ముందు ఉంచారని తెలిపారు. పీడిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి నమ్ముకున్న సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు యుద్ధ రంగంలో నిలిచిందని ఆమె సేవలను కొనియాడారు. రచయిత్రిగా సాహిత్యంలో తనకంటూ ఒక గుర్తింపు సాధించి విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో అటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ ప్రజల దిక్కారాన్ని, ఈ ప్రాంత విప్లవ వారసత్వాన్ని చాటి చెప్పిందని గుర్తు చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తమ బిడ్డలపై యుద్ధం చేస్తుందని, కుట్రపూరితంగా ఎన్కౌంటర్లకు పాల్పడుతుందని విమర్శించారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరిపి రాజకీయ పరిష్కారాన్ని చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి వెంట ఆ పార్టీ జిల్లా నాయకులు జీడి సోమయ్య, తూర్పాటి సారయ్య,గ్యారా రాజు మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ .ఉద్యమ కారుల సంఘం జిల్లా నాయకులు సాంఘి వెంకన్న.ఉమాకర్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మలక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి పాలకవర్గ ప్రమాణ స్వీకారం





### ఆలయ చైర్మన్ గా అంబీర్ మహేందర్ ప్రమాణస్వీకారం

### పాలకవర్గాన్ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

పరకాల రూరల్ ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ భక్తాంజనేయ స్వామి పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఘనంగా పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభించి మలకపేట ఆలయం వరకు డీజే పాటలతో బైక్ ర్యాలీ చేసి, బాణాసంచా కాల్చి ప్రమాణ స్వీకారానికి పరకాల, నడికుడ మరియు పరకాల పట్టణం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరి ఆలయం వరకు వెళ్లడం జరిగింది. ఆలయంలో ఆలయ పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది అనంతరం కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన ప్రమాణ స్వీకారం చేసిన నూతన చైర్మన్ అంబీర్ మహేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి బాధ్యతలు ఇచ్చిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నానని, గతంలో చేసిన అనుభవం నాకు ఉన్నది అభివృద్ధి ఉన్నది వేరే ఎవరు కూడా చేయని సాహసం చేశాను. ఇకనుండి ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో నా వంతుగా శాయశక్తుల నియమ, నిబద్ధత కోసం కృషిచేసి ఆలయ అభివృద్ధి కోసం పాటుపడతానని హృదయ పూర్వకంగా ప్రమాణం చేస్తున్నానని అన్నారు.అనంతరం నూతన వర్గాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పరకాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు సోదరా రామకృష్ణ పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల పట్టణం సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ సోధా రామకృష్ణ, డైరెక్టర్స్, దాసరి బిక్షపతి, భోగం కమల, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు అల్లం నారాయణ, ఇనగాల రమేష్, పర్నం మల్లారెడ్డి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కోలుగూరి రాజేశ్వరరావు, నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ, దుబాసి వెంకటస్వామి,కాంగ్రెస్ నాయకులు ఉడుత సంపత్, బొచ్చు మోహన్, మడికొండ సంపత్ ఏకు రాజు, నల్లెల్ల అనిల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొమ్మటీ కృష్ణకాంత్, మచ్చ సుమన్ ఏకు బొబ్బిలి అల్లం శ్రీరామ్ మంద శ్యామ్, బొచ్చు జెమిని, మానూరి రాజు, పుట్ట రాజు, కొలేపాక చందు, నాగర్ల శీను వివిధ గ్రామాల నుండి అధ్యక్ష, కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కార్డుదారుడికి సన్నబియ్యం ఇవ్వాలి





**- సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలి**

**- స్టాక్ తగ్గట్టుగా రిజిస్టర్ మెంటైన్ చేయాలి**

**- మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర**

మరిపెడ,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర డీలర్లకు సూచించారు. బుధవారం మరిపెడ మండలం వీరారం, భూక్యతండ రేషన్ దుకాణాలను ఆర్ఐ ముందుగా సందర్శించారు. కోటాకు అనుగుణంగా బియ్యం నిలువలపై ఆరా తీశారు.ఆయా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ల తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను పరిశీలించారు.అనంతరం స్థానిక నాయకులు,డీలర్లతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా అర్హులైన ప్రతి కార్డుదారుడికి సన్నబియ్యం అందించాలన్నారు.ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ కోరారు.ఈ కార్యక్రమంలో భూక్యా తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ బీకు నాయక్,గ్రామ పెద్దలు బొల్లం కొమరయ్య,ఏర్పుల లింగయ్య,రేషన్ డీలర్ బుర్ర యాదగిరి,భూక్యా తండ డీలర్ భూక్యా కిషన్ నాయక్,సీనియర్ నాయకులు మాలోత్ భిక్షపతి నాయక్,జర్పుల కిషన్ నాయక్,తేజవత్ నాను నాయక్,గ్రామ సోషల్ మీడియా ఆర్డినేటర్ జర్పుల రామన్న నాయక్,నల్లాల వెంకన్న,వీఆర్ఏ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ





కమలాపూర్ ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య :- సమాచార హక్కు ప్రజావేగుల న్యాయ సేవా సమితి క్యాలెండర్ ను ఎమ్మార్వో సురేష్,సీఐ హరికృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సమాచార హక్కు ప్రజావేగుల న్యాయ సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మారేపల్లి సత్యం పాత్రికేయులతో మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుండి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి పేరు, ఫోన్ నంబర్లు ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంచాలన్నారు. సామాన్య పౌరుడు సైతం ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందే విధంగా ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. 2005 అక్టోబర్ 12 న భారత ప్రభుత్వం దేశమంతటా సమాచార హక్కు చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చే నిధులతో నడిచే సంస్థలు ఏ పౌరుడు సమాచారాన్ని కోరిన గడువులోగా సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని అన్నారు. సమాచారాన్ని గడువు లోగా ఇవ్వకపోయినట్లు ఐతే సంబంధిత కేంద్ర సమాచార కమిషన్ లేదా రాష్ట్ర సమాచార కమిషన్ కి నేరుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు విజయ్, కార్యదర్శి వెంగళ సాయి, అడ్వైజర్ ర్యాకం సాయి, సోషల్ మీడియా ఇంచార్జీ పంజాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలి

**విద్యార్థుల జీవితాలతో**

**చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి**

**బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ**



శాయంపేట, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ సూర్య : ప్రజా ప్రభుత్వం పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్ముకోవాలని చూడడం ఎంతవరకు న్యాయమని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్ సి యు భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కేం కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సి యు భూముల అమ్మకాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలులో పూర్తిగా విఫలమైందని, యూనివర్సిటీ భూముల ను అమ్మకానికి పెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. భూములను అమ్మినట్లయితే వన్యప్రాణులకు, విద్యార్థులకు రక్షణ కరువవుతుంద ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు, ప్రజల చేతుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, కోతాటి రమేష్, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, అరికెళ్ల వెంకట్, తట్ల సాయి, దైనంపల్లి రాజేష్, శశి, మెండు నితిష్, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా సమయం నుండి ఉచిత బియ్యం అందిస్తున్న ఘనత కేంద్రంది




**- సొమ్ము ఒకరిది సోకు ఒకరిది**

**- ఫ్లెక్సీ లో పీఎం మోడీ బొమ్మ పెట్టాలి**

**- ర్యాకం శ్రీనివాస్**

కమలాపూర్ ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య :- రేషన్ డీలర్ల వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో పెట్టాలని భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ బియ్యానికి సంబంధించిన సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే దానిని తామే ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని, సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది, సోకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిదా ? అని ఎద్దేవ చేశారు. నిబంధనల ప్రకారం రేషన్ బియ్యం సబ్సిడీ అందజేస్తున్నది కేంద్ర ప్రభుత్వం కాబట్టి తప్పనిసరిగా రేషన్ డీలర్ల వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన వాగ్దానాలను మరచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తుందని కేంద్ర ప్రభుత్వం అందించే సాయం కూడా తామే అందిస్తున్నట్లు ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేసే ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. రేషన్ బియ్యం సబ్సిడీ అందించేది కేంద్ర ప్రభుత్వం అని ప్రజలందరికీ తెలుసునని, తామే ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని గొప్పలకు పోయినా ప్రజలను నమ్మే పరిస్థితి లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలే నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పేరిట ప్రజల దృష్టిని మరల్చేందుకు కొత్త ఎత్తుగడలు వేస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ హెచ్ సి యు భూములను అమ్మకానికి పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి, తుమ్మ శోభన్ బాబు, తోట సురేష్, ఇనుగాల రత్నాకర్, భూపతి ప్రవీణ్, చెలికే శ్రీనివాస్, బండారి సుధాకర్, చెరిపెల్లి రతన్, రాజేందర్, పాక కుమార్, పుల్లా అద్భుతరావు, నాసాని రాజు, స్వామి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ప్రారంభించిన. మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్... తహసిల్దార్ నాగరాజు

నడి కూడ ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేయాలంటూ ఆదేశాలు జారీ చేస్తూ ఒకటవ తేదీ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. దానిలో భాగంగా బుధవారం నడికుడ మండలం కంట త్మకూర్. రామకృష్ణాపూర్. గ్రామాలలో రేషన్ షాపులలో సన్న బియ్యం పథకాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ మండల తహసిల్దార్ నాగరాజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ పంచాయతీ కార్యదర్శి భార్గవి శ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారునికి సన్న బియ్యం అందేలా రేషన్ డీలర్లే బాధ్యత వహించాలని డీలర్లు బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం



మరిపెడ,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టారు.ఈ నూతన ఆలయ నిర్మాణానికి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ను బుధవారం మరిపెడ మండలం బీచ్ రాజుపల్లి గ్రామంలో యాదవ సంఘం కమిటీ సభ్యులు కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన గుడిపూడి నవీన్ రావు గుడి నిర్మాణానికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గుడిపూడి నవీన్ రావుని యాదవ సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కొమ్ము నరేష్,కొమ్ము చంద్రశేఖర్,కోడి శ్రీకాంత్,వల్లపు లింగయ్య, కొమ్ము లింగయ్య,కొమ్ము ఉప్పలయ్య,కొమ్ము ఐలయ్య,కోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి బహుజన పోరాట యోధుడు పాపన్న గౌడ్



కమలాపూర్ ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య :- బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు కుల, మత విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏళ్ల క్రితమే పోరాడిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని శనిగరం గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు తడక సదానందం అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శనిగరం బస్టాండ్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు తడక సదానందం మాట్లాడుతూ ఆదిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణచి వేస్తున్నారని సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని తిరుబాటు చేసి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై బహుజనుల జెండా ఎగరవేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. దళిత, గిరిజనులను చేరదీసి వారికి యుద్ధ విద్యలను నేర్పించాడని అన్నారు. ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని కులమత బేధాలు లేకుండా అందరూ ఏకమై రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం యూత్ అధ్యక్షుడు మార్క అరవింద్, ఉపాధ్యక్షులు మచ్చిక శ్రీకాంత్, కోశాధికారి పూజారి రమేష్, డైరెక్టర్ గట్టు శ్రీధర్, మండ యాలాలు, కృష్ణ కాంత్, గౌరవ అధ్యక్షులు తడక శ్రీకాంత్, పంజాల రాజు, నాగపురి కోటి తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన పలు శాఖల అధికారులు..





పరకాల రూరల్ ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ సూర్య: పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తేదీన పరకాల నియోజకవర్గ స్థాయి మెగా జాబ్ మేళా పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం హనుమకొండ జిల్లా డిఆర్డిఓ శ్రీను వరంగల్ డిఆర్డిఓ మరియు పరకాల ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ పరకాల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీష్ బాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మెగా జాబ్ మేళ నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అందరం వారు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళా చదువుకున్న యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , పరకాల వ్యవసాయ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , మాజీ ఎంపిటిసి పర్నేం మల్లారెడ్డి,సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకు రాజు, బొమ్మ కంటి చంద్రమౌళి,ఇనుగల రమేష్, మడికొండ సంపత్, ఏకు బొబ్బిలి, మంద టోనీ, మచ్చ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బజార్లకు సిసి రోడ్లు డ్రైనేజీని నిర్మించాలి- అల్వాల వీరయ్య



**- మట్టి రోడ్లను పరిశీలిస్తున్న సిపిఐ (ఎం) బృందం**

మరిపెడ,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో ప్రతి బజార్లకు సిసి రోడ్లు డ్రైనేజీ ని నిర్మించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. బుధవారం సిపిఐ(ఎం) బృందం ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అలవాల వీరయ్య మాట్లాడుతూ జనాభా పెరిగిన కొద్దీ ఇండ్లు పెరుగుతున్నాయని.గ్రామం విస్తారంగా విస్తరిస్తున్న సందర్భంలో కాలనీలు ఏర్పడుతున్నట్లు తెలిపారు. గత వర్షాకాలంలో బీసీ కాలనీ లో వరద నీరు వచ్చి ఇండ్లు నీట మునిగాయని ప్రజలు వారికి వివరించారు. సరైన డ్రైనేజీ లేక మురికి నీరు ఇండ్లలోకి చేరుతుందని తెలిపారు. అన్ని బజార్లకు సిసి రోడ్లు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జనాభా తమాషా ప్రకారంగా ఎవరికోసం వచ్చిన నిధులు వారు ఉంటున్న నివాసాలకు ఖర్చు పెట్టాలని ప్రభుత్వానికి గుర్తు చేశారు. సిపిఐ (ఎం) పోరాట ఫలితంగా 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంకా మరికొన్ని రోడ్లు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య,మండల కమిటీ నాయకులు. బాణాల రాజన్న,నందిపాటి వెంకన్న, జిన్న లచ్చయ్య,కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, జినక వెంకన్న,వడ్లకొండ గంగరాజు,కామెండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## మతిస్థిమితం సరిగా లేని విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగింత



ఆత్మకూరు ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ (సూర్య): శాయంపేట మండలం పెద్ద కొడపాక గ్రామానికి చెందిన కోగిల సంధ్య తండ్రి సదానందం, కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు చదివింది. ఈ క్రమంలో ఒక సంవత్సరం నుండి మతిస్థిమితం సరిగా ఉండడం లేదు. ఏప్రిల్ 1వ తారీఖు రోజు న రాత్రి తొమ్మిది గంటలకి వారి అమ్మానాన్న అయిన సదానందం మరియు సునీత తో కలిసి ఇంట్లో పడుకున్నారు అన్నారు. తర్వాత వారు ఉదయం 4 గంటలకు లేచి చూసేసరికి వాళ్ళ కూతురు ఇంట్లో కనబడలేదు అన్నారు. ఆ సమయంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తున్న కే.శ్రీనివాస్ కానిస్టేబుల్ మరియు హోంగార్డ్ కనకాజి లు ఉదయం గూడేప్పాడు క్రాస్ రోడ్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న ఒక మహిళ అగుపడేసరికి, అనుమానాస్పదంగా తిరుగుతుంటే వారు ఆమెను ఆపి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నించగా ఆమె ఎలాంటి సమాధానం చెప్పలేదు. వెంటనే ఆమె మైనర్ బాలిక అనుకోని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ వారికి సమాచారం అందించి పోలీస్ స్టేషన్ కి ఉదయం తీసుకు వెళ్లడం జరిగింది. హనుమకొండ జిల్లా చైల్డ్ లైన్ ఆఫీసర్లు ఉదయం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఎంక్వయిరీ చేస్తున్న సమయంలో మతిస్థిమితం లేని సంధ్య తండ్రి అయిన కోగిల సదానందం శాయంపేట పోలీస్స్టేషన్లో తన కూతురు కనబడుట లేదు అని దరఖాస్తు చేసి వెతుకుతుండగా, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో తన కూతురు ఉన్నదని తెలుసుకొని, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి రావడం జరిగింది. వెంటనే మేము వారికి సంబంధించిన వివరాలు తెలుసుకొని మతిస్థిమితం లేని సంధ్యని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఒంటరిగా తిరుగుతున్న మతిస్థిమితం లేని మహిళని చేరదీసి వారి తల్లిదండ్రులకు అప్పగించిన కానిస్టేబుళ్లు అయిన కే.శ్రీనివాస్, ప్రవలిక , రమాదేవి మరియు కనకాజి హోంగార్డ్ లను ఈ సందర్భంగా ఆత్మకూరు ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ గారు అభినందించారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### - మరిపెడ ఎంఈఓ అనితా దేవి

### - వేసవి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్(సూర్య): ప్రారంభమైన నాటి నుండి ముగింపు నేటి వరకు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మరిపెడ ఎంఈఓ అనితాదేవి అన్నారు. నేడు ఒకేషనల్ సంబంధించిన పరీక్షలు మాత్రమే మిగిలి ఉన్నాయని అవి మోడల్ స్కూల్ మరిపెడ లో జరుగుతాయని తెలిపారు.పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు తదుపరి ఇంటర్మీడియట్ లో చేరడం కోసం సంసిద్ధులు కావాలన్నారు ఏదైనా ఇంటర్మీడియట్ కు సంబంధించిన బ్రిడ్జి కోర్సులు కంప్యూటర్ కోర్సుల కోసం వేసవి రెండు నెలల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిపెడ మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలలో మొత్తం 840 మంది విద్యార్థులు హాజరుగాను 839 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఒకరు మాత్రమే గైహాజరయ్యారన్నారు. పరీక్షలు ప్రశాంతంగా ముగింపుకు సహకరించిన జిల్లా అధికారులకు పరిశీలకు ఇన్విజిలేటర్లకు పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు సన్నిద్ధం చేసిన పాఠశాల యజమాన్యులకు తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు

## మహనీయుల జయంతోత్సవాల కమిటీ ఎన్నిక



భీమదేవరపల్లి, ఏప్రిల్ 02(మేజర్ న్యూస్ సూర్య):మహనీయుల జయంతోత్సవాల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో దళిత, బహుజన, అంబేద్కర్ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మహనీయుల జయంతోత్సవాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ గా కొలుగూరి రాజు, కో చైర్మన్ గా తాళ్లపల్లి మధుకర్, ప్రధాన కార్యదర్శిగా గజ్జల సురేష్, కార్యదర్శులుగా పార్నందుల సురేష్, కొమ్ముల నగేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కొలుగూరి రాజు మాట్లాడుతూ.. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేస్తానని అన్నారు. ఈనెల 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు మాడుగుల కొమురయ్య మాడుగుల ఈశ్వరయ్య, మంగ రామచంద్రం, మాట్ల వెంకటస్వామి, మాడుగుల అశోక్, చెప్యాల ప్రకాష్, కండె సుధాకర్, రేణికుంట్ల బిక్షపతి, తూముల సదానందం, ఎల్తూరి ప్రేమ్ రాజ్, అంబాల చక్రపాణి, మాడుగుల సంపత్, మీస మహేష్, దేవరాజ్ శంకర్, పోగుల శ్రీకాంత్, మాడుగుల రమేష్, గొర్రె సదానందం, కండె రమేష్, బుసమల్ల రాజు, సిద్ధమల్ల వెంకటేష్, మంచాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న, 315,వ వర్ధంతి కి నివాళులర్పించిన గౌడ సంఘం పెద్దలు.



నర్సింహులపేట ఏప్రిల్ 2 సూర్య మేజర్ న్యూస్. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతికి నివాళులర్పించిన గౌడ సంఘం పెద్దలు. మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతికి నివాళులర్పించిన కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ బిడ్డగా పుట్టి కులాలకు అతీతంగా స్నేహితులతో కలిసి గోల్కొండ కిలానే సాధించిన వ్యక్తి సర్వాయి పాపన్నానే కొనియాడారు. మూకుమ్మడిగా గౌడ కులస్తులందరూ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జన్నపేట గౌడ సంఘం సభ్యులు మెరుగు వెంకన్న పెద్ద, మెరుగు కృష్ణ, గాడిపెల్లి వెంకన్న, రాంపెల్లి రమేష్,గాడిపెల్లి శ్రీను, మెరుగు వెంకన్న, మెరుగు యాకన్న, మెరుగు నాగేష్, మెరుగు ఏకాంబరం, మెరుగు వెంకన్న, రాంపల్లి అశోక్, మెరుగు రవి, మెరుగు సతీష్, మెరుగు బన్నీ, గాడి పెల్లి వంశీ, మెరుగు చొక్కాలు, మెరుగు నరసయ్య, మెరుగు భూపాల్, మెరుగు సురేష్, మెరుగు శ్రీను తదితరులు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతోనే తమ హక్కులను సాధించుకునేందుకు ఆదివాసీలు సిద్ధం కావాలి.





## చలో జోడెన్ ఘూట్ ఏప్రిల్ 12,13, 14 తేదీలలో రాష్ట్ర మహా సభలనువిజయవంతం చేయాలి.

### తుడుందెబ్బ" రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి.

కొత్త గూడ, ఏప్రిల్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసీలు తమ అస్తిత్వం ను,కోల్పోయి బ్రతుకు జీవుడా అంటూ అభివృద్ధి కి దూరంగా,ప్రభుత్వ, సంక్షేమ పథకాలకునోచుకోకుండా,ఆదివాసీ నిరుద్యోగ యువత కు ఉద్యోగ కల్పన,ఉపాధి,లేక పోవడం తో,తీవ్ర మనో వేదనకుగురిఅవుతున్నారని,రాష్ట్రము లోని ఆదివాసీల భూములువలసవాదుల,అదీనం అక్రమంగా దోపిడీ కి గురైన విధానము ను గిరి గ్లాని కమీషన్ రిపోర్ట్ తేట తెల్లంచేసినవిషయం,ప్రభుత్వా లకు తెలిసినా ఆదివాసీల దోపిడీ చేసిన వర్గాలకే ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు,వంతపాడుతున్నాయని,ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేకంగా స్వయం పాలన అధికారం అమలులో ఉందనే నిజ%శీ% తెలిసినా పాలకులు తమ రాజకీయ అధికారం కోసం ఆదివాసీలను అణిచి వేసే ధోరణి తో ఆదివాసీల పై,కుట్ర పూరిత విధానాలు అనుసరించి చొర బాటుదారుల తో ఆదివాసీ ప్రాంతం ను చిన్నా భిన్నం చేస్తూ ఆదివాసీ ల మనుగడ కు తీవ్ర ఆటంకం కల్గిస్తున్న భూర్జువ రాజకీయ పార్టీలు,వలసవాద గిర్జనేతరుల,భారీ నుండి ఆదివాసీలను కాపాడు కునేందుకు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహాసభ లను ,కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,కెరమేరి మండలం, కొమురం భీమ్ యుద్ధ భూమి అయిన జోడెన్ ఘూట్ లో భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుంది, ఈ రాష్ట్ర మహాసభల కు వక్తలుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ నేత ఎం ఎల్ సి ప్రొపెసర్ ఆచార్య కోదండరాం, ఓయూ ప్రిన్సిపాల్ ప్రొపెసర్ కాశిం, విశ్రాంత ప్రొపెసర్ హరగోపాల్ లు హాజరై ప్రసంగిస్తారాని,ఈ మహా సభల విజవంతం కోసం తుడుందెబ్బ రాష్ట్ర,జిల్లా మండల ముఖ్య నాయకత్వం హాజరై విజయవంతం చేయాలనీ తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి, ఈ రోజు కొత్తగూడ గ్రామ పంచాయితీ,అవరణం లో జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగ రావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో పిలుపునిచ్చారు,సమావేశం లో అల్లెం జంపయ్య,సిడం రమేష్,సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,సతీష్,లుపాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు







## ఉన్నత చదువులు కొనసాగించండి.తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి.

### మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ.

కొత్త గూడ ఏప్రిల్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు పది పరీక్షలు ముగిసిన సందర్భంగా.చివరి రోజున గాంధీనగర్ గిరిజన గురుకుల పరీక్ష కేంద్రంలో పరీక్షల అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మి నారాయణమాట్లాడుతూ ఉన్నత చదువుల పట్ల అవగాహన కల్పించారు. పదిలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థి. ఇంటర్,ఆ పై చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి ఉన్నతులుగా జీవితంలో స్థిరపడాలని సూచించారు. జీవితంలో పదో తరగతి తొలి మెట్టు అని ఇక్కడ పట్టు తప్పకుండా ముందుకెళ్లాలని, తప్పినా నిరుత్సాహానికి లోనుకావద్దన్నారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్ ఎంత అవసరమో అంతే ప్రమాదం కూడా ఉందని, అవసరానికి,మించిఉపయోగించడంఅలవాటుచేసుకోవాలన్నారు. ఇంటర్ ప్రవేశానికి ప్రకటన వచ్చిన గురుకుల కళాశాలలు, పాలిటెక్నిక్.ప్రతి దానికిధరఖాస్తూచేసుకోవాలని సూచించారు. కొత్తగూడ పోలీస్ కానిస్టేబుల్ ప్రశాంత్ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పిస్తూ.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఉపేందర్ తది తరులు పాల్గొన్నారు.

# బండి రజనీకుమారును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు.





హసన్పర్తి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ (సూర్య).హాసన్ పర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా గురువారం వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారితో కలిసి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావులు పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ బృందం రజిని కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, వై. సతీష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బొల్లికొండ వీరేందర్, నయీం, రవి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్, కేయు అధ్యక్షులు ప్రశాంత్, ఇంచార్జి జెట్టి రాజేందర్, వీరు, తదితరులు పాల్గొన్నారు.

## నింగికెగిసిన కడవెండి ఉద్యమ తార



దేవరుప్పుల ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందన గుమ్మడివెల్లి రేణుక ఛత్తీస్ ఘడ్ లో జరిగిన పోలీస్ ల ఎన్ కౌంటర్ లో (మావోయిస్టు రేణుక) మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు , జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి రేణుక స్వగ్రామమైన కడవెండి కి వెల్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లార్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఈ గడ్డ గొప్ప పోరాటాలకు అడ్డ అని, ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, తెలంగాణ మలి దశ ఉద్యమంలో కడవెండి గ్రామం చాలా కీలకమైనదని, చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య నల్లా నరసింహులు ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి షేక్ బందగీ టాను నాయక్ ఫైళ్ళ వెంకటరమణ పెద్ది యాదగిరి నేటి గుమ్మడివెల్లి రేణుక తో సహా చరిత్రలో చెప్పుకో దగ్గ ఉద్యమ నాయకులకు పేరుగాంచిన నేల ఈ కడవెండి ఉద్యమ గడ్డ అని చరిత్రను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడవెండి గ్రామ ముఖ్య నాయకులు గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ షాపులో పేదలకు సన్న బియ్యం పంపిణీ.





పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

సంగెం, ఏప్రిల్ 02 (మేజర్ న్యూస్ సూర్య)ఉచిత సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం అని,ఈ పథకాన్ని మార్చే శక్తి భవిష్యత్తులో ఎవరికీ ఉండదని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున మండలంలోని గవిచర్ల,మొండ్రాయి పల్లారగూడ గ్రామలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి డప్పు చప్పుడ్లతో మహిళల కోలాటాల ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ డీలర్ల వద్ద ప్రజలకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ హయంలో ఆహారభద్ర చట్టాన్ని తీసుకోవచ్చి పేదల ఆకలి తీర్చే ప్రయత్నం చేశామన్నారు. సన్న బియ్యం పథకమును తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, మంత్రివర్గానికి పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరూపరుస్తూ గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ, పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తున్నాయని, ఎన్నికలు వచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని, ఇప్పటికే సన్న వడ్లకు 500 రూ బోనస్, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో భారీ అప్పులు చేసిందని, పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న



బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 4 తేదీన పరకాల పట్టణ కేంద్రంలోని లలిత కన్వెన్షన్ హాల్లో నిర్వహించే మెగా జాబ్ మేళాను పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు.ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభించి, అమలు చేసామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేశామని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని అమలు చేసామని, ఇప్పుడు 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. రాజ్ కుమార్, ఎంపిడిఓ కే.రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు, ఏఎంసి డైరక్టర్లు అచ్చ నాగారాజు, నర్సింహా నాయక్, కందగట్ల నరహరి ఎస్సి సెల్ అధ్యక్షులు గుండేటి రాజు కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ పాషా మాజీ సర్పంచ్ గూడ కుమార్ స్వామి వడ్లకొండ శ్రీనివాస్, పోషాల నవీన్ దుడ్డే చిరంజీవి అనుముల కుమార స్వామి యూత్ నాయకులు మహిళలు ప్రజాప్రతి నిధులు, రేషన్ డీలర్లు, దుడ్డే వెంకటేశ్వర్లు, సూరయ్య,అధికారులు,మహిళలు, పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే దేశభక్తులు

## ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం




సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

హసన్పర్తి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ (సూర్య).కమ్యూనిస్టులే దేశ భక్తులని, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు, రాజ్యాంగ రక్షణ కొరకు దేశభక్తులుగా కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు చేసి దేశ స్వాతంత్రాన్ని సాధించడంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల ఆహ్వాన సంఘ ఏర్పాటు సభకు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం ఈడి, సిబిఐని వాడుకుంటూ ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తూ రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఉత్తరాది రాష్ట్రాలలో, ఆంధ్రప్రదేశ్ లో ప్రాంతీయ పార్టీలను, ప్రతిపక్ష పార్టీలపై సిబిఐ, ఈడిని వాడుకొని కుట్రలు చేస్తూ భయపెడుతూ మైనార్టీ ప్రభుత్వాలను మెజార్టీగా మార్చుకుంటున్న చరిత్ర భాజాపాది అని అన్నారు. మైనార్టీలపై దళితులపై దాడులు వెంటనే నిలిపివేయాలని లేనిచో ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చత్తీస్ గడ్డి లో నరమేధం ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్నదని, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో మహిళలను, గిరిజనులను, అమాయకులను చంపడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, నేదునూరి రాజమౌళి, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, మహిళా సమాఖ్య హనుమకొండ జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, నాయకులు నకిర్తి ఓదెలు, సుదర్శన్, ఏదునూరి వెంకట్రాజం, షేక్ బాబు, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, రాజయ్య, నేదునూరి సాంబయ్య, రేణిగుంట్ల వంశీ, వడ్లూరి సుధాకర్, గిన్నారపు రాజు, పస్కుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

**మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు**

ఈ సందర్భంగా మే 26,27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించారు. హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా మోతే లింగారెడ్డి, అధ్యక్షులుగా నేదునూరి రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా నేదునూరి జ్యోతి, చీఫ్ పాట్రన్ లుగా ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మిని ఎన్నుకోవడం జరిగినది. అలాగే 15 మంది ఉపాధ్యక్షులు, 15 మంది కార్యదర్శులు, 25 మంది కమిటీ సభ్యులతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

# సమన్వయంతో బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.



సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

హసన్పర్తి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ (సూర్య). టీఆర్ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ మహా సభనుడివిజన్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు అందరం కలిసి సమన్వయంతో భారీ ఎత్తున విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభ ఏర్పాట్లు కోసం వర్ధన్నపేట నియోజకవర్గ హసంపర్తి,13 డివిజన్ల ముఖ్య నాయకులతో బుధవారం సన్నాహక సమావేశాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ రజతోత్సవ సభను విజయవంతంగా నిర్వహించేందుకు వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన హన్మకొండ లోని రాం నగర్ లోని నివాసం లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి వర్ధన్నపేట నియోజకవర్గ హసనపర్తి మండలం, 13 డివిజన్ల ముఖ్య నాయకులు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండల ఇంచార్జీలు, మండల కో ఆర్డినేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు, యువకులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉంది

- రాజ్యాంగ పరిరక్షణ పై ప్రతి పౌరునికి వివరించాలి
- జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర
- శనిగరం గ్రామంలో యాత్ర ను ప్రారంభించిన కుడా చైర్మన్ ఇనుగాల





కమలాపూర్ ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య :- దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుందని కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామి రెడ్డి అన్నారు. బుధవారం కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు తో కలిసి ప్రారంభించారు. భారత రాజ్యాంగ పుస్తకం, అంబేద్కర్, గాంధీ చిత్రపటాలతో ఇంటింటికీ వెళ్తూ కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తున్న కుట్రలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి జై భీమ్ నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ ఎత్తుకుందని తెలిపారు. బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ రాజ్యాంగాన్ని లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. బిజెపి చేస్తున్న కుట్రలకు అడ్డుకట్ట వేయడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర, మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు భారత్ న్యాయ యాత్ర చేసి ప్రజలను చైతన్యవంతం చేశారని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుంటామన్నారు. బిజెపి పార్టీ మత విద్వేషాలను రేపుతూ అరాచకాలను సృష్టిస్తూ ప్రజల మధ్య వైరుధ్యాలను తీసుకువస్తున్న విధానాన్ని గడపగడపకు వెళ్తూ ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుదాం అన్నారు. బిజెపి నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రతి ఒక్కరూ ఈ యాత్రలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయకముందే ప్రజలను చైతన్యవంతం చేసి బిజెపి పై పోరాటానికి సిద్ధం అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన అంశాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, లింగయ్య, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, తడక రాణి శ్రీకాంత్, సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి,బొల్లం రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాసరావు, నాంపల్లి ప్రభాకర్, విష్ణుదాసు వంశీధర్ రావు, పుల్ల శోభన్ బాబు, శనిగరపు రమేష్, మాట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాజిపేట లో జై భాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్

## రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించిన నాయిని రాజేందర్ రెడ్డి





కాజీపేట ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహా నగర పాలక సంస్థ 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %డ% వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 47, 62, , 63 వ డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కాజిపేట చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వారసత్వం మరియు విలువలను కాపాడటానికి మరియు దేశవ్యాప్తంగా గ్రామాలు మరియు పట్టణాలను ఐక్యత మరియు సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని, పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపర్చింది బిజేపి పార్టీ అని, ప్రపంచం మొత్తం ఆదర్శంగా భావించే మహాత్మా గాంధీని ఆయన సొంత దేశ పాలక పార్టీ నెమ్మదిగా తొలగిస్తోంది. అందుకే కాంగ్రెస్ ముందుకు సాగి బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుతోంది" అని ఆయన అన్నారు. భారత దేశం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలనా సాగిస్తోంది. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను ప్రజాస్వామ్య స్ఫూర్తిని బిజేపి పాలకులు కాలరాస్తున్నారు. దేశంలో ఇటీవల పరిణామాలు సమాజంలో అశాంతిని నెల కోల్పుతూ విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం మత విద్వేషాలను రెచ్చ గొడుతు మరియు రాజ్యాంగం లౌకికవాదం పై బిజేపి దాడి చేస్తోంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్య%శీ%గాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, మొహమ్మద్ అబూబాక్కర్, గుంటి కుమారస్వామి, వీరగంటి రవీందర్, జై భీం, జై బాపు %డ% జై సంవిధాన్ ఇంచార్జి డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుష్, 48వ డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, 62వ పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, తమ్మిడి మానస, నాగపురి లలిత, అరూరి సాంబయ్య, రంగు సుదీర్, గుంటి స్వప్న, పోగుల శ్రీనివాస్, సిరిల్ లారెన్స్, దొంగల కుమారస్వామి, చీకటి ఆనంద్, బుర్ర బాబు రావు, రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "ఎస్ ఆర్ కే " లీడ్ స్కూల్ 15వ వార్షికోత్సవం

### హాజరైన మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి




భీమదేవరపల్లి, ఏప్రిల్ 02(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో "ఎస్ ఆర్ కే "లీడ్ స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది కేవలం పాఠశాల తరగతి గది మాత్రమేనని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు, చిన్నారులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది దేశానికి అందించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, ఎంఈఓ మారపల్లి సునీత రాణి, సీనియర్ అకాడమిక్ అడ్వైజర్ లీడ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ ఆడెపు నిఖిల్, మోటివేషనల్ స్పీకర్ గాజుల సునీల్ కుమార్, పీవీ మదన్మోహన్ రావు, అలిగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ఏ కెవిఆర్ కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్, సీనియర్ ఉపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి





కాజీపేట ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 63వ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి స్థానిక ఎమ్మార్వో భావ్ సింగ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ఒకరికి ఆరు కిలోల తెల్ల బియ్యం పంపిణీ చేసే విధంగా ఏర్పాటు చేసిందని, తెల్ల రేషన్ కార్డు మీద కన్నబియ్యం తీసుకున్న మహిళలు స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారని, రానున్న రోజుల్లో అర్హులైన పేద ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించి రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యాన్ని అందించడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఇంకా ఇలాంటి ప్రజా ప్రయోగ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని సయ్యద్ విజయశ్రీ రసాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, బంక సంపత్, రమాకాంత్ రెడ్డి, అంకుష్ , తోట వెంకన్న, వేముల శ్రీనివాస్, విరగంటి రవీందర్, జయకర్, రవి కిరణ్, మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్లు నాగరాజు, అబు బకర్, సుంచు అశోక్, గుంటి కుమార్, ఇప్ప శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు అస్గర్ ,సంతోష్, ఆంజనేయులు, భరత్, మహిళ కాంగ్రెస్ నాయకులు స్వప్న, కాంగ్రెస్ కార్యకర్తలు బొందేల్ యాదవ్, భైరబోయిన అశోక్, భైరబోయిన రమేష్ ఖైతరాజు రంగు సుధీర్, శ్రీనివాస్, ఓజ్జా కరుణాకర్, బి రామ్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల నాయకులు



మరిపెడ ఏప్రిల్02,, మేజర్ న్యూస్(సూర్య):మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి న ఆర్.ఎం.పి పి.ఎం.పి చిన్న గూడూరు మండల కమిటీ ఈ సందర్భంగా ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్స్ మండల అధ్యక్షులు దేశ గాని కృష్ణ మండల కార్యదర్శి బీసు మల్లేష్, సీనియర్ వైద్యులు సర్వర్ పాషా మరియు గ్రామీణ వైద్యులు ఎస్సై ప్రవీణ్ కుమార్ ని శాలువాతో కప్పి సన్మానించారు. అనంతరం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ప్రధమ చికిత్స సేవలు అందించడంలో ఆర్.ఎం.పి పిఎంపీలు సేవా భావంతో పనిచేయడం అభినందనీయం అన్నారు. కానీ పరిధి దాటి వైద్య సేవలు అందిస్తే జరగరానిది జరిగితే చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. పెద్ద వ్యాధులు ఏమన్నా ఉంటే మహబూబాబాద్ ఖమ్మం, వరంగల్, లాంటి నగరాల్లోని పెద్ద హాస్పటల్ రిఫరల్ చేయాలి కానీ మీరు మీకు సాధ్యం కాని వాటిన చూడవద్దని అన్నారు. పేద ప్రజలకు సేవ భావంతో ప్రధమ చికిత్స అందియాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు రేసు వెంకన్న,వెంకటేశ్వర్లు, ఉపేందర్, నాగేష్, లింగన్న ,లింగ ప్రసాద్, విష్ణు, రమేష్, కృష్ణ,నాగన్న, జానీ, వెంకన్న, అనిల్, కళ్యాణ్, రాము, హరీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ పదవ తరగతి ,ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేపట్టి పరీక్షలను సజావుగా నిర్వహించాలి





### జిల్లా అదనపు(రెవెన్యు) కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్.2మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి. జిల్లాలో ఈనెల 20-04-2025 నుండి 26-04-2025 తారీకు వరకు జరిగే థియరీ, అదేవిధంగా 26-04-2025 నుండి 03-05-2025 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యు అడిషనల్ కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ అన్నారు.
బుధవారం ఐ.డి.ఓ.సి మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షల సెంటర్లు 1)ప్రభుత్వ ఉన్నత పాఠశాల. 2)జడ్పీహెచ్ఎస్ జమాండ్లపల్లి మరియు 3) తొర్రూరు పట్టణంలో జెడ్పీహెచ్ఎస్ తొర్రూర్ ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షలు నిర్వహించబడునని అలాగే ఇంటర్మీడియట్ కు సంబంధించి మహబూబాబాద్ పట్టణంలో 1) టి ఎస్ ఎం ఎస్ అనంతారము నందు 2) జెడ్పీహెచ్ఎస్ ఉన్నత బాలికల పాఠశాల మహబూబాబాద్ 3) తొర్రూరు పట్టణంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తొర్రూరు నందు పరీక్షలు నిర్వహించబడునని అన్నారు. ఈ పరీక్షా కేంద్రాలలో విద్యుత్, మంచినీటి సౌకర్యం ,సెంటర్ల విద్యార్థులకు అందుబాటులో ఆర్ టిసి బస్సులను. పరీక్షా సమయాల్లో కరెంటు నిరంతరాయంగా సరఫరా ఏర్పాట్లు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టి పరిక్షలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పరీక్షా సెంటర్లోకి సెల్ ఫోన్ గాని ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ గాని అనుమతించకుండా పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రాతా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. సెంటర్లలో హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు తమ సిబ్బందితో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి మదార్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి, మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శివ ప్రసాద్, పోలీస్, పోస్టల్, విద్యుత్, మునిసిపల్ అధికారులు, పరీక్షల్ విభాగం సూపరింటెండెంట్ వినోద్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సేవ చేయాలంటే అదృష్టం ఉండాలి







**- నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు.....**
**- కలుపు మందు విక్రయించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి**
**- డీలర్లు లైసెన్స్ కలిగి ఉండాలి**
**- ఏవోలు డీలర్లకు చట్టాలపై అవగాహన కల్పించాలి**
**- ఏడిఏ విజయ్ చంద్ర**

మరిపెడ,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్(సూర్య):రైతులకు సేవ చేయాలని,రైతు బాగుంటేనే మనం బాగుంటామని,అన్నదాతల శేయస్సును దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విత్తనాలు,ఎరువులను విక్రయించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) విజయ్ చంద్ర అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మరిపెడ డివిజన్ స్థాయి ఎరువులు, పురుగు మందులు,విత్తనాల డీలర్లకు చట్టాలపై, నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయ్ చంద్ర హాజరై డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు.డీలర్లు లైసెన్స్ కలిగి ఉండాలని, డీలర్లు అందరూ కూడా విత్తనాలు,ఎరువులు అమ్మేటప్పుడు ప్రతి రైతుకు కచ్చితంగా రసీదు ఇవ్వాలన్నారు.ఈ సీడ్ విత్తనాలకు సంబంధించిన వివరాలన్ని కూడా రాసి రైతు యొక్క సంతకం తీసుకొని ఇవ్వాలని అన్నారు.విత్తన చట్టం పురుగు మందుల చట్టం ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ చట్టం ద్వారా స్టాక్ రిజిస్టర్ను ప్రతి రోజు నమోదు చేయాలని,స్టాక్ చాట్ బోర్డు ఏర్పాటు చేసి ఉండాలని డీలర్లుకు సూచించారు. విత్తన డీలర్లు ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని,ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే వారి పైన విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడుతాయన్నారు. ఫెర్టిలైజర్,ఫెర్టిసైడ్స్,సీడ్స్ వ్యాపారానికి ఉన్న నిబంధనలు మరే వ్యాపారానికి లేదని,చట్ట ప్రకారం ఎంతో బాధ్యతయుతమైన వ్యాపారంగా చెప్పారు. లైసెన్స్ పొందాలంటే అనేక నియమ నిబంధనలు పాటించాలని అనేక కీలక పత్రాలు సమర్పించి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందవచ్చున్నారు.
డాక్యుమెంట్ల నిర్వహణ సరిగా లేనట్లయితే లైసెన్స్ రద్దు చేస్తామని,చట్టాలను అతిక్రమించి వ్యాపారం చేస్తే కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.గడ్డి మందులు విక్రయించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఆ కలుపు మందు ఏ పంటకు వాడుతున్నారు స్పష్టంగా రసీదుపై రాయాలని, తద్వారా అనంతరం వచ్చే సమస్యలను ఎదుర్కొవడానికి అవకాశం ఉంటుందన్నారు.డీలర్లుకు రైతుల నుండి సమస్యలు వచ్చినప్పుడు డీలర్లను బాధ్యులను చేయడం సమంజసం కాదాని కంపెనీలను కూడా బాధ్యులు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.కొందరు గ్రామాలలో సంచరిస్తూ విత్తనాలు,మందులు అమ్ముతున్నారని వారి సమస్యను పరిష్కరించాలని డీలర్లు కోరారు.నాసిరకం విత్తనాల సమస్యలు తలెత్తకుండా,లింకు ప్రోడక్టుల విక్రయం లేకుండా కంపెనీలతో డీలర్లు ముందస్తు అవగాహన కుచుర్చుకోవాలని సూచించారు.లింకు ప్రోడక్టులను రైతులకు అంటకట్టవద్దని సూచించారు.బీటీ 3 విత్తనాలు ప్రభుత్వ నిషేధం,వాటిని ఎవరైన విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బీటీ 3 విత్తనాలను నివారించడం అందరి బాధ్యతని,ఎవరైనా విక్రయిస్తే-వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.
అనంతరం మరిపెడ డివిజన్ ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారం చేస్తున్న డీలర్లు,వ్యాపారులు యూనియన్లో చేరి లబ్ధిపొందాలని సూచించారు. ఈ కర్యాక్రమంలో మరిపెడ ఏవో బి.వీరాసింగ్,వివిధ మండలాల వ్యవసాయ అధికారులు వినయ్ కుమార్,వాహిని,మురళి మోహన్,భాస్కర్, నర్సింహారావు,రామ నర్సయ్య, స్వామి, చాయరాజ్ సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీదేవి, విజ్ఞాన్,మోహన్,రాజు,వివిధ మండలాల విత్తన,ఎరువుల డీలర్లు,దుకాణదారులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.